


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 03-07-2022 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 245 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## వచ్చే ఎన్నికల్లో 175 సీట్లలో గెలుపే లక్ష్యం



గుంటూరు : నరసరావుపేట: "మనమంతా వైఎస్సార్‌సీపీ సైనికులం, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 175 సీట్లు గెలిచేలా పనిచేయాలి. ఆ ప్రజా ప్రభంజనం పల్నాడు జిల్లా నుంచే ప్రారంభం కావాలి" అని పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో శుక్రవారం వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో కారుమూరి మాట్లాడారు.

తొలుత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళి అర్పించి, జ్యోతి ప్రజ్వలనతో ప్లీనరీ ప్రారంభించారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎల్లో మీడియా దుష్ప్రచారాలను తిప్పికొట్టి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ రాజ్యం మరోసారి తీసుకురావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. టీడీపీ కరుడుగట్టిన అభిమానులు సైతం ఈసారి వైఎస్సార్ సీపీకి ఓటువేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ, జిల్లా స్థాయి ప్లీనరీలు విజయవంతంగా పూర్తిచేశామని, 8, 9వ తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి ప్లీనరీకి పల్నాడు నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## డియర్ హర్ష.. గర్వంగా ఉంది



**అమరావతి** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుతం పారిస్ పర్యటనలో ఉన్నారు. అక్కడ తమ కుమార్తె హర్ష గ్రాడ్యుయేషన్ కాన్వొకేషన్ వేడుకలో శనివారం సీఎం జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్తెపై తన ప్రేమను సీఎం జగన్ ట్విటర్ ద్వారా పంచుకున్నారు.

'డియర్ హర్ష, నీ అద్భుతమైన ఎదుగుదలను చూసి మాకు ఎంతో గర్వంగా ఉంది. నీకు దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి. ఇన్‌సీడ్ (INSEAD) బిజినెస్ స్కూల్ నుంచి డిస్టింక్షన్‌లో పాస్ అయినందుకు నేను గర్వపడుతున్నాను. డిస్టింక్షన్‌తో పాటు డీన్స్ జాబితాలోనూ చోటు సంపాదించడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లో భగవంతుడు నీకు అన్ని విధాలుగా తోడుగా నిలవాలని కోరుకుంటున్నాను' అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.

## "స్వచ్ఛ విశాఖ" అంబాసిడర్ గా ఆర్.పి.పట్నాయక్

**మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు స్వచ్ఛ విశాఖఅంబాసిడర్ గా ప్రముఖులు, సినీ నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, చిత్ర దర్శకులు అయిన ఆర్.పి. పట్నాయక్ ను నామినేట్ చేయడమైనదని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జిలక్ష్మీశ తెలిపారు.**




వార్తలో 8లో...

## రాష్ట్రాన్ని నాశనం చేయాలని చూస్తున్న లోకేష్

- దేశంలో వరస్ట్ పొలిటీషియన్ చంద్రబాబు
- ప్రజలముందుకెల్లలేని నీకు రాజకీయాలెందుకు
- ట్విట్టర్ లో టిడిపిపై మండిపడ్డ ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): లోకేశ్ అనే బకాసురుడు మిడతల దండు వేసుకుని పచ్చని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ని నాశనం చేయాలని చూస్తున్నాడని రాజ్యసభ సభ్యులు,వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి మండిపడ్డారు. పలు అంశాలపై ఆయన శనివారం ట్విట్టర్ వేదికగా స్పందించారు. తెలుగుదేశం పార్టీ నాయకులను పంటను నాశనం చేసే మిడతల దండుతో పోల్చారు.ఈ కీటకాలను ఎదుర్కొనే సంరక్షుడుగా జగన్ మోహన్ రెడ్డి ఉన్నారన్న ఆయన,సమయం కాని సమయం లో వచ్చి పడిన మిడతలు కొన్ని గాలికి కొట్టుకుపోగా, మరికొన్ని కాకులు, గద్దలకు విందుగా మారాయని అన్నారు.

మిగిలిన మిడతలను రైతులు నలిపేశారని అన్నారు. టీడీపీని జనం చెప్పుతో కొట్టినప్పుడల్లా కరకట్ట చంద్రబాబు నివాసంలో వైఎస్ఆర్ సీపీ మీద ఎదో కథనం వండుతారని,దాన్ని 'అంధ'జ్యోతిలో మోస్తారని మండి పడ్డారు . అసంతృప్తి వైసీపీలో కాదు చంద్రబాబు,రాధాకృష్ణ మెదళ్లలో ఉందన్న ఆయన కుక్కతోకలాగే వారి బుద్ధి కూడా వంకరదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చ మీడియాలో మొన్నటి దాకా ఉద్యోగుల్లో అసంతృప్తన్నారు, ఆత్మ కూరు ఫలితం తర్వాత నోరు మూసు కున్నారని చెప్పారు.

రాష్ట్రపతి ఎన్నికల్లో ద్రౌపది ముర్మూకు జిందాబాద్ అంటే బిజెపి దగ్గరకు తీసుకుం టుందని వెన్నుపోటు వీరుడు చంద్రబాబు ఆశపడుతున్నాడని చెప్పారు. రాష్ట్రపతి ఎన్నికల్లో సహాకరించాలని బిజెపి పెద్దల నుంచి చంద్రబాబుకు లేఖ రాయించాలని ముఖ్య అనుచరుడొకరిని

తరువాయి 2లో..

## భక్తులకు అసౌకర్యం కలుగకుండా గిరిప్రదక్షణ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భక్తులకు అసౌకర్యం కలుగకుండా గిరిప్రదక్షన ఏర్పాట్లు గా వించాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున సింహాచలం ఇఓ సూర్యకళ ను ఆదేశించారు. ఈ నెల 12వతేదీన జరుగబోయే గిరిప్రదక్షన పై జిల్లా కలెక్టర్, జివి యంసి కమిషనర్ తో కలిసి కలక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన వివిధ శాఖల కో ఆర్డినేషన్ సమావేశంలో పలు అంశాలపై చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ కు వచ్చే భక్తులకు మార్గంలో రోడ్ల దగ్గర టెంట్లు వేసి వారికి నీడగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కార్యక్రమం చక్కగా జరిగేలా ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు. 35కిలో మీటర్ల నడక మార్గం ఉంటుందని, ఈ మార్గంలో భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా చూడాలని, అందుబాటులో

తరువాయి 2లో..

## జూన్ నెలలో ఏపీలో 46% వృద్ధి నమోదు

### కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడి




న్యూఢిల్లీ: వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లలో గతేడాది జూన్ నెలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ గణనీయమైన వృద్ధి సాధించిందని కేంద్ర ఆర్థికశాఖ శుక్రవారం వెల్లడించింది. జూన్ నెలలో ఏపీలో 46% వృద్ధితో రూ. 2,987 కోట్ల జీఎస్టీ వసూలైంది. కాగా, గతేడాది జూన్‌లో రూ. 2,051 కోట్ల జీఎస్టీ వసూలైంది. అదే సమయంలో తెలంగాణలోనూ జీఎస్టీ వసూళ్లలో 37% శాతం వృద్ధి నమోదుతో రూ. 3,901 కోట్లు వసూలయ్యాయి. కాగా గతేడాది జూన్ నెలలో రూ. 2,845 కోట్ల జీఎస్టీ వసూలైంది. మరోవైపు దేశవ్యాప్తంగా గతేడాది జూన్‌తో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో 56% వృద్ధితో రూ.1,44,616 కోట్లు జీఎస్టీ వసూలైందని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. గతేడాది జూన్‌లో దేశవ్యాప్తంగా రూ. 92,800 కోట్ల జీఎస్టీ వసూలైంది. జీఎస్టీ వసూళ్లు ప్రారంభమైనప్పటి నుంచి నెలవారీ వసూళ్లు రూ.1.40 లక్షల కోట్ల మార్కును దాటడం ఇది ఐదోసారి. కాగా, ఈ ఏడాది మార్చి నుంచి వరుసగా నాలుగోసారి ఈ మార్కును దాటింది. జూన్‌లో స్థూల జీఎస్టీ ఆదాయంలో సీజీఎస్టీ రూ. 25,306 కోట్లు, ఎస్జీఎస్టీ రూ. 32,406 కోట్లు, ఐజీఎస్టీ రూ. 75,887 కోట్లు (వస్తువుల దిగుమతిపై వసూలు చేసిన రూ.40,102 కోట్లతో కలిపి), సెస్ రూ. 11,017 కోట్లు (వస్తువుల దిగుమతిపై సేకరించిన రూ.1,197 కోట్లతో సహా) ఉన్నాయి.

## ఆదోని పర్యటనకు సీఎం జగన్

కర్నూలు: 'విద్యా కానుక' కిట్లను పంపిణీ చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 5వ తేదీన ఆదోనికి రానున్నారు. ఇందు కోసం పట్టణంలోని మున్సిపల్ క్రీడా మైదానంలో ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు, కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ముఖ్యమంత్రి పర్యటన సమన్వయకర్త తలశిల రఘురామ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదోనికి రావడం ఎంతో శుభసూచికమన్నారు. సీఎం రాకతో పశ్చిమ ప్రాంతమైన ఆదోని అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విద్యా కానుక కిట్లను ముఖ్యమంత్రి పంపిణీ చేయనున్నారని, పిల్లలకు అవసరమైన వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లను చేయాలన్నారు.




## కుల, మతాల ప్రస్తావన లేని రాజకీయాలు రావాలి

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్

**అమరావతి** : భవిష్యత్తులో కులాలు, మతాల ప్రస్తావన లేని రాజకీయాలు రావాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. గుంటూరు జిల్లా మంగళ గిరిలో పార్టీ కార్యాలయంలో జనసేన క్రియా శీలక వీరమహిళల రాజకీయ అవగా హన, పునఃశ్చరణ తరగతులను ఆ పార్టీ నేత నాగబాబు ప్రారంభించారు. వీర మహిళలు జ్యోతి ప్రజ్వలన చేశారు. తొలి విడతగా కృష్ణా, గుంటూరు జిల్లాలో ఐదు నియోజక వర్గాలు, విజయవాడ నగర పరిధిలోని క్రియాశీలక సభ్యులు ఈ తరగతుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "ఒక తల్లి, బిడ్డలకు కూడా విభేదాలు ఉంటాయి. అలాంటిది మనం విభిన్నమైన ప్రాంతాలు, కులాల మధ్య నుంచి ఒక చోటుకు వచ్చి ఒకేలా ఆలోచించాలంటే కష్టసాధ్యమైంది. తమ భాష, యాసను గౌరవించడం లేదనే తెలంగాణ ఉద్యమం మొదలైంది. ఒకరి భాష, యాసను మరొకరు గౌరవించాలి. ప్రాంతీయతను గుర్తించకపోతే జాతీయ వాదం రాదు. రాష్ట్ర




విభజన తర్వాత ఇక్కడ తెదేపాకు, అక్కడ టీఆర్ఎస్‌కు ప్రజలు అవకాశమిచ్చారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏర్పడే ప్రభుత్వాలు నిలబడవు. కుల, మత ప్రస్తావన లేని ప్రభుత్వాలు రావాలి.

జరుగుతున్న విధ్వంసాన్ని సరిచేస్తూ అభివృద్ధి చేయాలి. ఇద్దరు ఎంపీల నుంచి ఇక్కడి వరకు

తరువాయి 2లో..

# డెంగ్యూ పై అప్రమత్తం అవసరం

## - డెంగ్యూ నివారణకు చర్యలు చేపట్టండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టాలని జివిఎంసికమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ జివిఎంసి మలేరియా అధికారులను ఆదేశించారు. శనివారంక్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్, 32, 33వ వార్డులలో అల్లిపురంమార్కెట్, జైల్ రోడ్, ఆర్కె బీచ్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగాకమిషనర్ మాట్లాడుతూ డెంగ్యూ నివారణకు మలేరియా సిబ్బంది, సచివాలయకార్యదర్శులతో కలసి డెంగ్యూ పై అవగాహన ప్రజలకు కల్పించాలని, ప్రస్తుతం ఈ రెండునెలల పాటు సీజనల్ వ్యాధులు ప్రబలె అవకాసం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండి,కేసులు వచ్చిన ప్రాంతంలో ఒక కిలోమీటర్ పరిధిలో ఫోగ్గింగ్, యాంటీ లార్వా మందులుపిచికారి చేయాలని, కేసులు వచ్చిన పరిసరాలలో ప్రజలను అప్రమత్తం చేసి వారికిమలేరియా, డెంగ్యూ నివారణ కొరకు కిటికీలను సాయంత్రం పూట మూసి ఉంచాలని లేదాకిటికీలకు, ఇంట్లోను దోమతెరలు ఉపయోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. కాలువలలో వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించి, నీరు నిల్వలేకుండా చూడాలని చెత్తఅధికంగా వేసే ప్రదేశాలను గుర్తించి, చెత్త ఎవ్వరూ వేయకుండా నిరోధించాలని శానిటరీఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. ఏ ప్రాంత పారిశుధ్య కార్మికులు రోడ్లు శుభ్రంచేస్తున్నారో, వారే రోడ్లు మార్జిన్, రోడ్డు మధ్యలో ఉన్న చెత్తను ఏరివేయాలనిఆదేశించారు. సీజనల్ వ్యాదులపైన, పారిశుధ్యంపైన ఎప్పటికప్పుడు చెత్త తరలించేవాహనాలకు ఉన్న మైకుల ద్వారా ప్రచారం చేయాలని ఆదేశించారు. వార్డులో ప్రతి రోజు సేకరించిన చెత్త వాహనాలను డంపింగ్ యార్డుకు తరలించాలని లేని యెడల దుర్గంధంఏర్పడి అక్కడ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శులు వార్డులో ప్రతి దుకాణాదారులకు నిషేదిత ప్లాస్టిక్ ను అమ్మడం గాని,వినియోగిస్తుండడం గాని చేసిన యెడల వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయాలనిఆదేశించారు. ప్రతి శుక్రవారం “డ్రై డే” పాటించాలని, ఆ రోజు ఇంట్లో ఉన్న ప్రతి నీటితొట్టెలను ఖాళీ చేసి, ఆరిన పిదప మరల వాటిని వినియోగించాలని, పరిసరాలు పొడిగాఉంచుకోవాలని సూచించారు. ప్రతి రోజు ఎంత మంది సిబ్బంది విధులకు హాజరు అవుతున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్కే బీచ్ రోడ్డులో పారిశుధ్య పనులను పరిశీలించి, బీచ్ రహదారి పైనవ్యర్థాలను రాత్రి పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించాలని, పెంపుడు కుక్కలయజమానులు, వారి కుక్కలను వాకింగ్ కు తీసుకొచ్చినందు వలన అవి రోడ్లపై మల మూత్రాలువిసర్జిస్తున్నందున వాకర్సుకు ఇబ్బంది గా ఉంటున్నందున పెంపుడు కుక్కలను బహిరంగంగా రోడ్లపైకి తీసుకు రావద్దని సూచించారు.ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెవిఎస్ఎల్ జి.శాస్త్రి, నాలుగవజోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎసిపి వెంకటేశ్వర రావు, ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, డి.ఇ.వీరయ్య, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయకార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# నిత్యాన్నదానం స్ఫూర్తిమంతం

## - మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ వెల్లడి -



**శ్రీకాకుళం,** సమాజానికి స్ఫూర్తి నిచ్చే గొప్ప కార్యక్రమం నిత్యాన్నదాన కార్యక్రమమని మాజీ ఉపముఖ్యమంత్రి, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. నగర కళింగ కోమటి సంఘం ఆధ్వర్యంలో 300వ రోజు నిత్య అన్నదానం కార్యక్రమం శ్రీకాకుళం నగరంలో జరిగింది. ఈ కార్యక్రమా నికి శాసనసభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని నిత్యన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత లాభం కొంత మానుకుని పరుల కోసం పాటుపడవోయ్, దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అనే గురజాడ కవితకు కళింగ వైశ్యులు చేతల్లో చూపారని అన్నారు. ఇదెస్ఫూర్తితో మరికొందరు ముందుకువచ్చి పేదల ఆకలిని తీర్చాలని, అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ఆయన గుర్తుచేశారు. కళింగ వైశ్య పట్టణ కార్యదర్శి కోరాడ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘ కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, రాష్ట్ర అధ్యక్షులు కోణార్క్ శ్రీను, అంధవరపు ప్రసాద్, సంతోష్, రమేష్, నాగరాజు, శంకర్, రామ, బాబ్జీ, సర్వేశ్వరరావు, మోహన్ తదతరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# కుల, మతాల ప్రస్తావన లేని రాజకీయాలు రావాలి

భాజపా పోరాటం చేసింది.

ఏ పార్టీ ప్రారంభమైనా చిన్నగానే ఉంటుంది. జనసేన కూడా అంతే. ప్రస్తుత రాజకీయాల్లో పురుషుల ఆధిక్యమే ఉంది. మా పార్టీలో మహిళలను చైతన్యవంతులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం” అని పవన్ కల్యాణ్ వివరించారు.

## భక్తులకు అసౌకర్యం కలుగకుండా గిరిప్రదక్షణ ఏర్పాట్లు

మొబైల్ బయో టాయిలెట్లు ఉండాలని, వాటిని శుభ్రం చేసే సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. సాధారణ భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జివియంసి సిబ్బందికి ఐడి కార్డులు జారీ చేయాలని, ఎవరు ఎక్కడ విధులు నిర్వహిస్తారో ముందు గానే ఆదేశాలు జారీ చేయాలన్నారు. ప్రతి కిలో మీటర్ కు ఒక స్టాల్ ఏర్పాటు చేసి అందులో మంచినీరు, కుర్చీలు, మొబైల్ బయో టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు.

వర్షం వచ్చే సూచనలు అధికంగా ఉన్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లను ఉపయోగించాలన్నారు. సాధారణ భక్తులకు దర్శనం నిరంతరం గావించాలన్నారు. ఎన్ని వాహనాలు వస్తాయో అంచనా వేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్ పై పోలీసులు, దేవాదాయ శాఖ సిబ్బంది సంయుక్తంగా పరిశీలించి అంచనా వేయాలని ఎసిపిని ఆదేశించారు. సరిపడ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఆర్ ఎం ను ఆదేశించారు. పోలీసు, దేవస్థానం, ఆర్టీసీ కో ఆర్డినేషన్ చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండాలని ఎపిఇపిడిసియల్ అధికారులకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జివిఎంసి అధికారులు ఎప్పటికప్పుడు దేవస్థానం వారితో వివిధ అంశాలపై సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. నడక మార్గంలో తాగునీరు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ కు జివిఎంసి అధికారులు తెలిపారు. డిసిపి సుమిత్ సునీల్ మాట్లాడుతూ భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరగుతుందన్నారు. రోడ్లు పై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటునామన్నారు. జాయింట్ కమిటీ తనిఖీలు నిర్వహించి అవసరమైన ప్రదేశాల్లో రోడ్లు, లైట్లు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గిరిప్రదక్షన ఏర్పాట్ల పై ఇ ఓ సూర్యకళ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదిన జరగబోయే గిరిప్రదక్షనాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారన్నారు. మొదటిగా తొలిపవంచా దగ్గర నుంచి మొదలు పెట్టి పాదయాత్ర మొత్తం 35కిమీ. మేర గిరిప్రదక్షన జరుగుతుందన్నారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా దర్శనం అనంతరం వారిని ఉచిత బస్సులులో కొండ దిగువకు తరలించడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా మార్గమధ్యలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ సమయము లో భక్తులు ఏయే ప్రాంతాల్లో ప్రధానముగా సమస్యలు ఎదుర్కొంటున్నది తెలియజేశారు. ప్రధానంగా హనుమంతవాక , వెంకోజిపాలెం ప్రాంతాల్లో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించుకోవాల్సి ఉందని వివరించారు. గిరి ప్రదక్షిణ ఉత్సవానికి లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రధానంగా మంచినీరు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు కు సంబంధించి అధికముగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దేవస్థానం బోర్డు సభ్యులు పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, జీవియంసి కమీషనర్ లక్ష్మీషా, ఆలయ స్థానాచార్యులు టి.రాజగోపాల్, డిప్యూటీ కమిషనర్ సుజాత, సహాయ కార్యనిర్వహణాధికారులు తిరుమలేశ్వరరావు, పాలకమండలి సభ్యులు పోలీసు అధికారులు, రెవిన్యూ, ఎక్సైజ్, అగ్నిమాపక శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని నాశనం చేయాలని చూస్తున్న లోకేష్

ఢిల్లీకి పంపాడని వెల్లడించారు. కనీసం బిజెపి రాష్ట్రపతి అభ్యర్థి ముర్మూతో ఫోన్ అయినా చేయించమని చంద్రబాబు అనుచరుడు కనిపించినోళ్ల కాళ్లు పట్టుకుంటున్నాడని చెప్పారు. చంద్రబాబు ఢిల్లీలో ఎటూ కాకుండా పోయాడని ఎద్దేవా చేశారు.సోషల్ మీడియాలో వ్యతిరేక పోస్టులు పెడితే కేసులు పెట్టి బెయిల్ రాకుండా లోపలేయాలని అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు పోలీసులను ఆదేశించారని గుర్తు చేశారు. ఇప్పుడు అరెస్టెలా చేస్తారు అని అతి తెలివి ప్రదర్శిస్తున్నాడని మండ్డిపడ్డారు. అందుకే దేశంలో వరస్ట్ పొలిటీషియన్ ఎవరంటే అందరూ చంద్రబాబు వైపు చూస్తారని ఎంపీ విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు పాత విషయాలు మాత్రమే గుర్తుంటాయని, అతని మెదడులో హిప్పోకాంపస్ దెబ్బతినడం వల్ల కొత్తవి రికార్డు కావని చెప్పారు.చంద్రబాబు అల్జీమర్స్ లక్షణం అదేనన్న ఆయన ఇంకా గేట్స్, క్లింటన్ల జ్ఞాపకాల్లోనే ఉన్నాడని చెప్పారు. ఇప్పుడు ఇలాన్ మస్క్, జెఫ్ బెజోస్, జుకెర్ బర్గ వంటి వారి గురించి చెబితే ఎవరైనా వింటారని ఎద్దేవా చేశారు. తనకు ఓట్లు వేసిన ప్రజల దగ్గరకు వెళ్లడానికి భయపడే బదులు రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవడం మేలని నర్సాపూరం ఎంపి రఘురామకృష్ణంరాజుకు సూచించారు.

సొంత నియోజకవర్గంలో అడుగు పెట్టడానికి కోర్టుకి వెళ్లాల్సిన దుస్థితిలో ఉన్నాడని, మేకపోతు గాంభీర్యంతో ఢిల్లీ పచ్చ మీడియా ముందు అవాకులు చెవాకులు పేలడం తప్ప ఏమీరాని దద్దమ్మ అని అభివర్ణించారు.

# మునగ సాగును ప్రోత్సహించండి

## -డ్వామా పిడి ఎం.రోజారాణి-



శ్రీకాకుళం : జిల్లాలో మునగ తోటల సాగును ప్రోత్సహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎం.రోజారాణి సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఎచ్చెర్ల మండలం ధర్మవరం పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఆమె కూలీలు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, మునగ తోటలు సాగువలన రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని అన్నారు. ఈ ఏడాది ఉపాధి హామీ పథకంలో మునగ తోటలు వేసుకునే వెసులుబాటును ఇచ్చారని ఆమె గుర్తుచేశారు. రైతులు, ఉపాధి హామీ పథకం కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మునగ తోటల సాగుకు కనీస విస్తీర్ణం 25 సెంట్లు భూమి ఉండాలని ఆమె సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మునగ తోటల పెంపకానికి చర్యలు చేపట్టాలని సిబ్బందిని కోరారు. పని ప్రదేశాల వద్ద మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయాలని సూచించారు. ప్రతి జాబ్ కార్డుదారుడు పనికి వచ్చేలా చూడడంతో పాటు గరిష్ట వేతనం కూలీలకు అందేలా చూడాల్సిన బాధ్యత సిబ్బందిదేనని ఆమె అన్నారు. పిడి వెంట ఏపీవో, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది ఉన్నారు.

# అమ్మో ప్లాస్టిక్ భూతం వాడేమంటే నరకం ఖాయం

## - ఆకట్టుకున్న ప్రజాగాయకుడు దేవిశ్రీ ఆటపాట



విశాఖపట్నం (విజయభాను న్యూస్): అమ్మో ప్లాస్టిక్ భూతం దీనిని వాడేమంటే మనకు నరకం ఖాయం ఆకట్టుకున్న ప్రజాగాయకుడు దేవిశ్రీ ఆటపాట శనివారం బీచ్ రోడ్ సబ్ మెరైన్ వద్ద పర్యావరణ కళా మండలి వ్యస్తపక అధ్యక్షుడు, ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ తన బృందం తో ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు స్వచ్ఛందంగా విడనాడాలని ఆట,పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. 16 రకాల ప్లాస్టిక్ నో చెప్పిన ప్రభుత్వం సింగిల్ యుజ్ ప్లాస్టిక్ ను ప్రభుత్వం నిషేధించింది ఇకనైనా ప్రజలు స్పందించి వాడకాన్ని ఆపాలని పాట తో దేవిశ్రీ ఆవేదన వెలుబుచ్చారు వాడే పారేసిన ప్లాస్టిక్ వద్దేవద్దు బయోడిగ్రిడ్బుల్ ప్లాస్టిక్ మరింత ప్రమాదకరమని తెలిపారు అమ్మోఅమ్మో ప్లాస్టిక్ భూతం దీనిని వాడమంటే నరకం ఖాయం అనే పల్లవితో సాగిన పాట ఆద్యంతం ఆకట్టుకోయింది. విష రసాయనాలు చిమ్మే ప్లాస్టిక్ వద్దు బయోడిగ్రిడ్బుల్ ప్లాస్టిక్ అసలే వద్దు భూమిలో కలిసిపోయే ప్లాస్టిక్ అంటున్నారు ఆహారంలో కొలువై వంటిలోకి చేరుతుంది అని మొదటి చరణంలో ప్లాస్టిక్ వల్ల వచ్చే అనర్థాలు వివరించారు. మన గాలి,నీరు,ఆహారం ఆరోగ్యంగా ఉంచుకోవాలని మన ప్రకృతి సంపదను కాపుడుకోవలని అన్నారు. మనం భూమికి చెందిన వాళ్ళం భూమి మనది కాదు..సమస్త జీవరాశిలో మనిషి కూడా ఓ భాగమని తెలిసిన నాడే పర్యావరణ ను కాపుడుకోగలరని పాట ద్వారా హెచ్చరించారు. హుదూద్ తుపాను మనకు గుణపాఠం నేర్పలేద భోపాల్ గ్యాస్ ఘటన అపుడే మరిచిపోయారా?ఈ ప్లాస్టిక్ భూతం మాటేసి కాటేస్తుంది ప్లాస్టిక్ ను తరేమిద్దాం బావితరలును రక్షిద్దాం అంటూ సాగిన పాట దుమ్మురేపింది ప్లాస్టిక్ భూతాన్ని తరిమి తరిమి కొట్టాలి ఆనందంగా జీవజాతులు బతికనట్టు చేయాలి. బయోడిగ్రీడిబుల్ ప్లాస్టిక్ ప్రమాధమంటూ తెలిసి స్వాగతిస్తమా?ఇంటిలోకి రమ్మంటామా?అంటూ సాగిన పాట అక్కడ చూపరులని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పెద్దింటి శ్రీనివాస్,అల్లు శివున్నా యుడు బొబ్బది అప్పారావు, శ్రీకాంత్,సీత లక్ష్మీ రోజా,సుజాత మూర్తి, శివ జ్యోతి చక్రధర్ తదితరులు హాజరయ్యారు.

# రోటరీ సౌత్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు



గాజువాక(విజయభాను న్యూస్): సామాజిక సేవలో రోటరీ ముందుంటుందని రోటరీ ప్రతినిధి యార్లగడ్డ వెంకన్న చౌదరి అన్నారు. గాజువాకలో రోటరీ సౌత్ క్లబ్ నూతన కార్యవర్గ ఏర్పాటు కార్యక్రమం శనివారం సర్దార్ నెక్ట్స ప్రాంగణంలో జరిగింది. అధ్యక్ష, కార్యదర్శులుగా సూరాడ జోగారావు, సింగంపల్లి దేముడు లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వెంకన్న చౌదరి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రోటరీ విశేష సేవలను అందిస్తుందని తెలిపారు. పోలియో నిర్మూలనలో ముఖ్య పాత్ర పోషిస్తుంది అని చెప్పారు. నూతన కార్యవర్గం సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి సౌత్ క్లబ్ కు పేరు ప్రఖ్యా తులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పి.ప్రభాకర్, క్లబ్ ప్రతినిధులు రఘు, రాజశేఖర్,వర్మ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన బస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి




అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే ఉప సంహరించుకోవాలని యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో బస్సు చార్జీలు పెంపుపై టీడీపి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న ప్రగడ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు ప్రయాణించే ఆర్టీసీ బస్సు చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచడం అన్యాయమని ధ్వజమెత్తారు . ఒక చేత్తో సంక్షేమ పథకాలు అందించి మరొక చేత్తో ప్రజల దగ్గర నుంచి వివిధ రూపాలలో లాగేసు కుంటున్నారని ఆరోపించారు. వెంటనే పెంచిన బస్సు చార్జీలను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి సీనియర్ నాయకులు మేరుగు బాపునాయుడు, అనకాపల్లి టిఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు , టీడీపి నాయకులు కూనిశెట్టి రమణ, పుర్రె శ్రీను , మేరుగు మహేష్ , ఉమ్మిడి కొండయ్య అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1,2 వార్డుల మండల బీజేపీ కార్యవర్గ సమావేశం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : తగరపువలస మండలంలో 1,2 వార్డుల మండల బిజెపి అధ్యక్షులు శీరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో ఆదర్శనగర్ లో కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ఉప్పాడ అప్పారావు హాజరై మాట్లాడుతూ ఇంటింటా సర్వే లో బాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అర్థమైన రీతిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మండల అధ్యక్షులు శీరపు రామలక్ష్మి మాట్లాడుతూ 2019 నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అందులో ముఖ్యంగా 11రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి కార్యకర్తలకు వివరించి ప్రతీ కార్యకర్త కూడా పథకాలపై అవగాహన కల్పించుకుని ప్రజలకు అర్థమైన రీతిలో తెలియజేప్పి స్థానిక ఇబ్బందులు తెలుసుకుని వాటిపై పోరాటం చేసి బి జె పి పార్టీ నీ మండల స్థాయి నుండి బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కురుమెళ్ల కవిత వైస్ ప్రెసిడెంట్లు శీరపు. గోవిందరావు, కురుమెళ్ల వెంకటేశ్వర్రావు సెక్రటరీ రిక్క మంగవేణి సిరుగుడి సునీత మహిళా మోర్చా రేఖ రేణుక సోషల్ మీడియా కన్వీనర్ సావాడ ప్రసన్న కో కన్వీనర్ శీరపు ధరణి ఓబీసీ మోర్చా సెక్రటరీ పంపాన సుబ్రహ్మణ్యం సీనియర్ నాయకులు తోనంగి రాము తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల రాజకీయ పార్టీ లను భూస్థాపితం చేయటానికి పెద్ద ఎత్తున పోరాటం చేస్తాము

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంటు మరియు ప్రముఖ న్యాయవాది జె. సి.రామకృష్ణ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భారత రాజ్యాంగ ఎస్సీ రిజర్వేషన్ ల స్ఫూర్తికి విరుద్ధంగా బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి ఆలోచనలకు వ్యతిరేకం గా సుప్రీం కోర్టు,జాతీయ ఎస్సీ కమీషన్ ఆదేశాలకు విరుద్ధంగా దళిత జాతి విచ్ఛిన్నానికి....ఎస్సీ వర్గీకరణకు బి.జె.పీ మరియు ఇతర రాజకీయ పార్టీలు జాతీయ సమావేశలలో అనుకూలంగా తీర్మానం చేస్తే....దేశంలో బి.జె.పీ పార్టీని, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వ్యూహం రచిస్తూ మద్దతు తెలుపుతున్న తెలుగు రాష్ట్రల రాజకియ పార్టీ లను భూస్థాపితం చేయ్యటానికి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని,బిజెపి ఆర్.ఎస్.ఎస్ మరియు ఇతర రాజకీయ పార్టీల నేతలకు తగిన గుణపాఠం చెప్పుతామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంటు మరియు ప్రముఖ న్యాయవాది జె. సి.రామకృష్ణ కొత్తూరు గ్రామం లో తన బుద్ధ గృహ నివాసం వద్ద నుండి మాట్లాడారు.ఈ కార్య క్రమంలో దళిత బహుజన పార్టీ నాయకులు డెక్కల అప్పల నాయుడు (బుజ్జి) పాల్గొన్నారు.

# ఇ-శ్రమ కార్డులను లబ్ధిదారులకు అందజేత



ఆనందపురం (విజయభాను న్యూస్) : ఆనందపురం మండలం వేములవలస గ్రామపంచాయతీలో మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు సుమారు వెయ్యి మంది లబ్ధిదారులకు ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయంతో ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్ నిరుపేదలకు ఇ-శ్రమ కార్డులు తయారు చేసి పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో నవీన్ జ్ఞానేశ్వర్ రావు మాట్లాడుతూ ఇ-శ్రమ కార్డులను లబ్దిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు లబ్ధిదారుడు ప్రమాదంలో 90% వైకల్యం చెందితే లక్ష రూపాయలు భీమ వర్తిస్తుందని అదే ప్రమాదంలో మనిషి మరణిస్తే రెండు లక్షలు ప్రమాదం భీమ వర్తిస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో నడిమింటి అప్పలరాజు, కోరాడ రమణ బోధ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ నుండి విశిష్ట పౌర పురస్కారం అందుకున్న దిలీప్ పాత్రో



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సమాజానికి మా సంస్థ సేవలకు గుర్తింపుగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వారు ఇటీవల సంస్థ అధిపతి దిలీప్ పాత్రోకి విశిష్ట పౌర పురస్కారాన్ని అందించడం జరిగింది. గతంలో దిలీప్ పాత్రో కూడా 2016 సంవత్సరంలో రోటరీ ఇంటర్నేషనల్ వొకేషనల్ ఎక్సలేన్సు అవార్డు లభించింది. 2015న చెన్నైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ డైరెక్టర్ భాస్కర్ రామమూర్తి ద్వారా ఉత్తమ సామాజిక వేత్తగా ఫెలోషిప్ అవార్డును అందుకున్నారు. దిలీప్ పాత్రో రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి మొట్టమొదటి నామినేటెడ్ సభ్యుడు మరియు జిల్లా రోడ్డు భద్రతా మండలి ఆంధ్రప్రదేశ్ ఎంపిక చేయబడిన నాన్-అఫీషియల్ కో-ఆప్టెడ్ సభ్యుడు, జాతీయ రహదారి భద్రతా మండలి రోడ్డు రవాణా , రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం. దిలీప్ పాత్రో 2007లో రోడ్డు ప్రమాద బాధితుల బృందంచే "ది ఎబిలిటీ పీపుల్" అనే స్వచ్ఛంద సంస్థను విశాఖపట్నంలో ప్రారంభించి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఉన్నవారికి పునరావాసం కల్పించడానికి ప్రారంభించాడు. వెన్నెముక గాయాల బారిన పడుతున్న వారి పునరావాసం కోసం మేము గత 15 సంవత్సరాలుగా సమాజానికి అందిస్తున్న సేవలు అందచేస్తున్నాము మరియు పాఠశాల పిల్లలకు, కళాశాల విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహనతో సహ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి కూడా మేము సహాయం అందిస్తున్నాము.

మేము 4278 మంది లబ్ధిదారుల కోసం ప్రత్యేక అవసరాలు కలిగిన పెద్దలు, పిల్లలకు వీల్‌చైర్లు, సహాయక పరికరాలు, అభివృద్ధి కారక సహాయా లను అందించాము, సంఘం లో ఉన్న దివ్యాంగుల జీవితా లపై కొలవదగిన మరియు స్థిరమైన ప్రభావాన్ని సృష్టించడానికి మేము కృషి చేస్తున్నాము మరియు ఇతర అంగవైకల్య పరిస్థితులతో ప్రభావితమైన వారికి సాధ్యమయ్యే అన్ని పునరావాస మద్దతును కూడా అందిస్తుంది. ఎబిలిటీ పీపుల్ పేదలకు సరసమైన/ఉచిత సేవలను అందించరి డానికి విశాఖపట్నంలోని జివిఎమ్ సి వారి సహకారంతో వెన్నుపూస గాయాలు మరియు ఇతర ఆర్థోపెడిక్ వైకల్యాలున్న వ్యక్తుల కోసం ఎబిలిటీ రీహాబిలిటేషన్ సంస్థ పని చేస్తున్నది.

# దేవాలయాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

### సహాయ కమిషనర్ శిరీష



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం జిల్లాలోని దేవాలయాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందించనున్నట్లు విశాఖపట్నం జిల్లా దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష చెప్పారు.సహాయ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆమె శనివారం తనను కలిసిన విలేఖరులతో మాట్లాడారు. ముందుగా దేవాలయాల ఎగ్జిక్యూట్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది శిరీషకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ దేవాలయాల ఔన్నత్యాన్ని కాపాడ్డం, హైందవ ధర్మాన్ని మరింతగా వ్యాప్తి చెందేలా కృషి చేస్తానన్నారు. భక్తులకు మెరుగైన వసతులతో పాటు ఆదాయ మార్గాలను అన్వేషించి అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడతామని పేర్కొన్నారు.ఆలయాల అభివృద్ధికి దాతలు విరివిగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి దేవాలయాన్ని ఒక మోడల్ గా రూపొందించి సౌకర్యాలు కల్పిస్తామని వెల్లడించారు ఆలయాల ఆస్తుల పరిరక్షణతో పాటు మరింత ఆదాయ వనరులు పెంపొందించనున్నట్లు కె.శిరీష చెప్పారు. విశాఖపట్నం జిల్లా సహాయ కమిషనర్ శిరీషను కలిసి అభినందించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లలో బండార్ ప్రసాద్, కీర్తి శ్రీనివాసరావు, అల్లు జగన్నాధరావు, జి.వి. రమాబాయి, పద్మశేఖర్ బాబు, వెంకటాద్రి, హైమావతి, అడపా దేవుళ్ళు, కె.ఆదినారాయణ, శ్రీహరి తదితరులు ఉన్నారు.

# పరవాడలో రాయితీపై వరి విత్తనాలు పంపిణీ

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్



పరవాడ (విజయభాను న్యూస్) : మండలకేంద్రమైన పరవాడ వ్యవసాయ కార్యలయంలో శనివారం లబ్దిదారులు అందరికీ రాయితీ వరి విత్తనాలు పంపిణీ చేసారు. ఈకార్యక్రమానికీ ముఖ్యఅతిథిగా పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ హజరై అయన చేతుల మీదుగా రాయితీ పై వరి విత్తనాల పంపిణీ చేసారు. ఈసందర్భంగా అయన మాట్లడుతూ సర్కార్ ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న వరివిత్తనాలును రైతుఅన్నలు అందరూ సద్వినియోగం చేసికోవాలానీ కోరారు.పరవాడ మండలం లో రిజిఎల్ 2537 రకం 31.8 క్వింటల్స్ ,బిపిటి 5204 ( సాంబ మషురి) రకం 39 క్వింటల్స్ ఈ ఖరీఫ్ సీజన్ కు సిద్ధం చేయడం జరిగింది అని వ్యవసాయ అధి కారిణి చంద్రావతి తెలిపారు. ఈ కార్య క్రమ ములో జెడ్పీటీసీ సభ్యులు పైల సన్యాసిరాజు, మండల ఉపాధ్యక్షులు బంధం నాగేశ్వరావు, మండల వ్యవసాయ సలహ్ కమిటీ చైర్మన్ కొన రామారావు, 85వ వార్డ్ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాద్ , మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ పైల అప్పలనాయుడు, గొర్లి గోపి, కర్రిబాబు ,వ్యవసాయ సలహ్ కమిటీ సభ్యులు సాధురావు, కావలి అప్పలరాజు ,సిరపురపు సన్యాసి నాయుడు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వి.హేమ సుందర్ రావు, మండల వ్యవసయాధికారిణి చంద్రావతి, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సంజీవ రావు, మూర్తి, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు తథితర్లు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ జిఎమ్ చౌక్స్ ను సత్కరించిన మాజీ మంత్రి బండారు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ ఎన్టీపిసి (సింహాద్రి) గ్రూప్ జనరల్ మేనేజర్ జి.కె. చౌక్స్ ను మాజీ మంత్రి వర్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువాతో ఘనంగా సత్కరిం చారు.

ఈ కార్యక్రమం లో...

పైల జగన్నాథ రావు (మాజీ జెడ్పటీసీ సభ్యులు), మాసవరపు అప్పలనాయుడు (మాజీ ఎంపిపి), అట్టా సన్యాసి అప్పారావు (రాష్ట్ర తెలుగు దేశం పార్టీ బిసి సెల్ కార్యదర్శి) వియ్యపు చిన్నా (మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు) కూండ్రపు శ్రీ రామమూర్తి (మాజీ ఎంపిటిసి), ఇందల కొండలరావు (మండల తెలుగుదేశంపార్టి ప్రధాన కార్యదర్శి), నగిరెడ్డి చిన్నారావు (తెలుగుదేశంపార్టీ నాయకులు) తథితర్లు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## రష్యా, చైనా లే లక్ష్యం

ప్రపంచంలో వివిధ దేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆరు వందల బిలియన్ డాలర్లు సేకరించాలని జి7 కూటమి నిర్ణయించింది. ఈ మొత్తం చైనాను అడ్డుకొనేందుకు అని ఎక్కడా చెప్పకపోయినా దాని బిఆర్ఐ పథకాన్ని అడ్డుకొనేందుకే అని మీడియా పేర్కొన్నది. ప్రపంచ మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల కోసం భాగస్వామ్యం (పిజిఐఐ) అనే పేరుతో ఒక పథకాన్ని అమలు జరపాలని గతేడాది లండన్ సమావేశంలోనే ఈ కూటమి ప్రకటించింది. ఇప్పుడు 2027 నాటికి ఆరువందల బిలియన్లతో ఒక నిధిని ఏర్పాటు చేయాలని సంకల్పం చెప్పుకున్నారు. ఇది చైనా 2013 నుంచి అమలు చేస్తున్న బిఆర్ఐ పథకానికి పోటీగా పరిగణిస్తున్నారు.

జూన్ 26 నుంచి 28వ తేదీ వరకు జర్మనీ లోని బవేరియా ఆల్ఫ్ప్ ప్రాంతంలోని ఎలమౌ కాజిల్ రిసార్ట్‌లో జి7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. దీని కొనసాగింపుగా 29-30 తేదీల్లో స్పెయిన్ లోని మాడ్రిడ్ నగరంలో నాటో కూటమి సమా వేశాలు జరుగుతున్నాయి. జి7 సమావేశానికి మన ప్రధాని నరేంద్ర మోడీతో పాటు అర్జెంటీనా, దక్షిణ ఆఫ్రికా, ఇండో నేషియా, సెనెగల్ దేశాధి నేతలను కూడా ఆహ్వానించారు. ఎడతెగని, ఎప్పుడూ ఉండే, ఎవరూ పాటించని పర్యావరణం, ఉగ్రవాద నిరోధం, ఆహార భద్రత వంటి అంశాల గురించి ఈ సమావేశంలో సుభాషితాలను పక్కన పెడితే రెండు కీలక అంశాల మీద అమెరికా పెత్తనం లోని ఈ కూటమి కేంద్రీకరించిందని చెప్పవచ్చు. అవి రష్యా మీద మరిన్ని ఆంక్షలు, చైనాను నిలువరించే పథకాలు. ఉక్రెయిన్ మీద రష్యా ప్రారంభించిన సైనిక చర్య ఐదవ నెలలో ప్రవేశించింది. ఇప్పటికే తూర్పున ఉన్న డాన్‌బాస్ ప్రాంతాన్ని, కీలక రేవులు, పారిశ్రామిక ప్రాంతాల నుంచి ఉక్రెయిన్ మిలిటరీ, దానితో కలసి ప్రతిఘటిస్తున్న కిరాయి మూకలను ఆ ప్రాంతం నుంచి రష్యా తరిమివేసింది. కొత్త ప్రాంతాలకు దాడులను విస్తరించింది. రష్యా చమురు ఎగుమతులపై విధించిన ఆంక్షలు పెద్దగా ప్రభావం చూపకపోవటంతో బంగారం కొనుగోళ్లను నిలిపివేయాలని జి7 కూటమి పిలుపునిచ్చింది. దీంతో పాటు ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలను పంపాలని నిర్ణయించింది.

నవంబరులో జరిగే పార్లమెంటు ఎన్నికలలో అధికార డెమోక్రటిక్ పార్టీకి దెబ్బతగలనుందన్న వార్తల నేపథ్యంలో లబ్ధి పొందేందుకు జో బైడెన్ ఈ సమావేశాలను వినియోగించుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది ఒక అంశం మాత్రమే అని చెప్పవచ్చు. ఉక్రెయిన్ మిలిటరీ అనేక ప్రాంతాల నుంచి వెనుదిరుగుతున్న పూర్వ రంగంలో అనేక దేశాలు పునరాలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నందున నాటో కూటమి, ఇతర దేశాలను నిలువరించేందుకు అమెరికా పూనుకుంది. రష్యా నుంచి బంగారం దిగుమతులపై నిషేధం కేవలం ఒక ప్రచార అస్త్రం తప్ప రష్యా మీద పెద్దగా ప్రభావం పడదని విశ్లేషకులు చెబుతున్నారు. గతేడాది 15.5 బిలియన్ డాలర్ల మేరకు అక్కడి నుంచి ఎగుమతులు జరిగాయి. ప్రపంచంలో పది శాతం (2021లో 333.4 టన్నులు) బంగారాన్ని ఉత్పత్తి చేస్తూ రష్యా రెండవ స్థానంలో ఉండగా 370 టన్నులతో చైనా ప్రథమ స్థానంలో ఉంది. రష్యా నుంచి దిగుమతులు చేసుకొనే దేశాల్లో మనది కూడా ఒకటి. దాని ఎగుమతులపై నిషేధం వలన చమురు ధరలు పెరిగినట్లు గానే బంగారం ధరలు, వాటితో పాటు ద్రవ్యోల్బణం కూడా పెరగవచ్చు. తాము సృష్టించిన ఉక్రెయిన్ సంక్షోభాన్ని మరింత ఎగదోసేందుకు తప్ప పరిష్కరించేందుకు జి7 సమావేశం ఎలాంటి చొరవ చూపలేదు. రానున్న ఐదు సంవ త్సరాల కాలంలో లాభాలు వచ్చే పథకాలపై పెట్టుబడులకు 600 బిలియన్ డాలర్లు సేకరించాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది తప్ప అనేక దేశాల్లో తలెత్తిన ఆకలి మంటల గురించి ధనిక దేశాలు పట్టించుకోలేదు. అసాధారణ ప్రపంచ ఆకలి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నామని, ప్రపంచ ఆహార మార్కెట్‌ను స్థిరంగా ఉండేట్లు చూడాలని, ధరల ఒడిదుడుకులను నివారించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ జి7 కూటమిని కోరారు. ప్రపంచ గోధుమ ఎగుమతుల్లో 29 శాతం వాటా కలిగిన ఉక్రెయిన్, రష్యాల నుంచి ఎగుమతుల పునరుద్ధరణకు ప్రభావశీలమైన పరిష్కారాన్ని కనుగొనకపోతే ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. నేతలు తమ ప్రసంగాల్లో ఆహార భద్రత గురించి ప్రస్తావించటం తప్ప నిర్దిష్ట చర్యలు లేవు. ప్రపంచంలో వివిధ దేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆరు వందల బిలియన్ డాలర్లు సేకరించాలని జి7 కూటమి నిర్ణయించింది. ఈ మొత్తం చైనాను అడ్డుకొనేందుకు అని ఎక్కడా చెప్పకపోయినా దాని బిఆర్ఐ పథకాన్ని అడ్డుకొనేందుకే అని పేర్కొన్నది.

# పేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ బాధ్యత

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



ములగాడ (విజయభాను న్యూస్ ): గూడు లేని నిరుపేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ బాధ్యత అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. బుధవారం పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం క్రీడా మైదానం వద్ద అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భీమిలి ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మళ్ల విజయప్రసాద్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వార్డ్ కార్పొరేటర్ పి. వి. సురేష్, పశ్చిమ నియోజకవర్గ కార్పొరేటర్లు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడు పాదయాత్రలో పేదల కష్టాలు బాధలు విని ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేద వానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలి పారు. అందులో భాగంగా నేడు ఇల్లు లేని నిరు పేదలకు సుమారు 16 వేల మందికి పైగా ఇళ్ళ పట్టాలను పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా చివరికి న్యాయమే గెలిచిందని అందువల్లనే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఇంకా ఎవరైనా అర్హత ఉండి ఇల్లు లేని ఎడల వెంటనే దరఖాస్తు చేయాలని త్వరలో వారికి కూడా ఇల్లు కేటాయిస్తామని తెలిపారు.

అనంతరం వేదిక అలంకరించిన వక్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు బెహరా భాస్కర్ జియ్యాని శ్రీధర్, పుర్రి సురేష్, పూండి మల్లేశ్వరరావు, శరగడం పత్నీరావు, మాజీ కార్పొరేటర్లు పిళ్ళా కన్నబాబు, గల్లా శ్రీనివాసరావు, మహిళా నేతలు, కార్యకర్తలు, లబ్ధిదారులు, సచివాలయం సిబ్బంది తదితరులు హాజరయ్యారు.





వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని విశాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, విశాఖ కాపునాడు అధ్యక్షులు గుంటూరు వెంకట నరసింహారావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా పరిషత్ వద్ద నున్న అంకోస లో డాక్టర్స్ డే సెలెబ్రేషన్స్ లో పాల్గొనేందుకు వచ్చిన సుబ్బారెడ్డిని నర్సింహ మూర్తి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో సత్కరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు అవంతి శ్రీనివాసరావు, అనకాపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదిఫ్ రాజ్ లు నర్సింహామూర్తి పార్టీ కి చేసిన సేవలను సుబ్బారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు కార్యక్రమంలో వైసిపీ నాయుకులు రవి, పరదేశి తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### గగన కుసుమం

సాక్షిగా వస్తాను
ఈ భువనం నుండి గగనానికి
సామాన్యుడి బతుకుని
కన్నీటి నదిలో
కష్టాల నావపై
పయనింప చేస్తున్న
రాజకీయ నాయకుల చరిత్రలను
వివరించడానికి
సాక్షిగా వస్తాను
విద్య వినయములకు
స్వస్తి చెప్పి
తప్పుదోవ పడుతూ
మత్తు గమ్మత్తులకు
చిత్తు చిత్తుగా
బానిసలవుతున్న
యువతీయువకుల
విలాసాలను
విశదీకరించడానికి
సాక్షిగా వస్తాను..

**ఆకాశం సత్యప్రకాష్**

# పంచాంగం

| మాసం : ఆషాడ; తిథి : చవితి ప.1.41; మఘ పూర్తి; సా.వ.5.11ల 6.54. | ఆదివారం 03-07-2022 |
|---|---|

a **మేషం** : మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. శ్రీమతి శ్రీవారు ఆరోగ్య విషయంలో ఆందోళన పడతారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు.

b **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివాహితులకు అనుకూలం. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

c **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టిసారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి.

e **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మిత్రులలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. స్త్రీలకు చుట్టు ప్రక్కల వారితో సత్సంబంధాలు నెలకొంటాయి. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసుకుంటుంది. వాహన యోగం పొందుతారు.

e **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

f **కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

g **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెలకువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది.

h **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగస్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చుకుంటారు.

i **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగాలలో బాగా అభివృద్ధి చెందుతారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి.

j **మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్ములను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవతారు.

k **కుంభం** : నిరుద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్ని హితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. ప్రయాణాలు, బ్యాంకింగ్ వ్యవహారాల్లో మెలకువ వహిం చండి. విదేశీ యత్నాలు ఫలించగలవు.

L **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందు తారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. బంధు మిత్రుల కలయికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.

# ఆపదలో ఆదుకునే నారసింహుడు

## సంకీర్తన



నరసింహస్వామి తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించడం కోసమే ఆవిర్భవించాడు కనుక, భక్తులను ఆదుకోవడంలోను .. అనుగ్రహించడంలోను ఆయన ఎంత మాత్రం ఆలస్యం చేయడని అంతా విశ్వసిస్తుంటారు. ఆ స్వామి కొలువైన ప్రాచీనమైన క్షేత్రాల్లో ప్రకాశం జిల్లా పరిధిలో గల 'సింగరాయ కొండ' ఒకటిగా కనిపిస్తూ వుంటుంది. ఈ క్షేత్రం మహిమాన్వితమైనదని చెప్పబడే ఎన్నో సంఘటనలు ఇక్కడ కథలు .. కథలుగా వినిపిస్తూ వుంటాయి.

పూర్వం ఈ స్వామిని అర్చించే పూజారి, పసివాడైన తన బిడ్డతో సహా ఆలయానికి వెళ్లి, స్వామివారికి నైవేద్యం సమర్పించి వెనుతిరిగాడట. తన బిడ్డను ఆలయంలో మరిచిపోయి వెళ్లిన ఆయనకి, చాలా సేపటి తరువాత ఆ విషయం గుర్తుకు వచ్చింది. తన మతిమరుపుకు తిట్టుకుంటూ, పరుగు పరుగున ఆలయం దగ్గరికి చేరుకున్నాడు. పిల్లవాడు ఆకలితో ఏడుస్తూ ఉంటాడని అనుకుంటూ, ఆతృతగా తలుపులు తెరిచాడు.

ఆలయంలో ఆడుకుంటోన్న పిల్లవాడిని చూసి ఆనందంతో పొంగిపోయాడు. పిల్లవాడిని అక్కున చేర్చుకుని ''ఆకలి వేయలేదా?'' అని అడిగితే, నరసింహస్వామి మూర్తిని చూపించి ఆయన తనకి అన్నం తినిపించాడని చెప్పాడట. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా ఉన్నాడని చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెబుతుంటారు. ఇక్కడి నారసింహుడు మనసున్నవాడనీ .. మహిమగలవాడనీ .. ఆపదలో ఆదుకునే బంధువని విశ్వసిస్తుంటారు.

### ఈ శకునం శుభసూచకమే !

ఏదైనా ఒక ముఖ్యమైన పనిమీద ఎక్కడికైనా వెళ్లాలని అనుకున్నప్పుడు, శకునం చూసుకుని బయలుదేరుతూ వుంటారు. కాస్త ఆలస్యమైనా మంచి శకునం చూసుకునే అడుగు బయటికి పెడుతుంటారు. ఇలా మంచి శకునం చూసుకుని బయలుదేరడం వలన, వెళ్లిన పని సఫలీకృతమవుతుందనే విశ్వాసం పూర్వకాలం నుంచీ వుంది. ఎవరికి వాళ్లు తాము తలపెట్టేకార్యాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తికావాలనే ఆశిస్తారు. అందుకే శకునానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంటారు.

ఈ నేపథ్యంలో కొన్ని శకునాలు మంచివిగా ... మరికొన్ని శకునాలు అందుకు విరుద్ధమైనవిగా చెప్పబడుతున్నాయి. ఇక కార్యసిద్ధిని కలిగించే శకునాలలో పూలు - పండ్లు కనిపిస్తూ వుంటాయి. సాధారణంగా దైవదర్శనానికి వెళ్లాలని అనుకోగానే ముందుగా గుర్తుకువచ్చేది పూలు .. పండ్లే. భగవంతుడిని పూలతో అలంకరిస్తూ .. అర్చిస్తూ వుంటారు. ఆయనకి వివిధరకాలైన పండ్లను నైవేద్యంగా సమర్పిస్తూ వుంటారు.

ఇక శుభకార్యాలలోను పూలు - పండ్లకి ప్రధానమైన స్థానం ఇవ్వబడుతుంది. ఇవి లేకుండా శుభకార్యమనేది జరగనే జరగదు. దీనినిబట్టి పూలు - పండ్లు ఎంతటి శుభప్రదమైనవో అర్థంచేసుకోవచ్చు. అందువలన పూలబుట్టతో గానీ .. పండ్లబుట్టతో గాని ఎవరైనా ఎదురురావడం శుభసూచకంగా విశ్వసించడం జరుగుతోంది. పూలతోను ... పండ్లతోను కూడిన శకునం మంచిదిగా భావించి వెంటనే బయలుదేరవచ్చని స్పష్టం చేయబడుతోంది.

# వనదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం(విజయభాను న్యూస్): కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువై యున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల, మంత్ర జపములు,సప్తపతి పారా యణములు నిర్వహించారు.11 గంటలకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను చల్లపల్లి.ప్రసాద్ శర్మ, చిట్టెం.వాసు, చిట్టెం.నగేష్, కూచిబట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

# హెచ్‌పిసిఎల్ ఆధ్వర్యంలో స్వచ్ఛ పక్షోత్సవాలు నిర్వహణ

- విశాఖ నగరాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దాలి -యువతను భాగస్వామ్యం చేస్తూ వినూతన్న కార్యక్రమాల నిర్వహ

- హెచ్ పిసిఎల్ జిఎం(హెర్ఆర్) కె.నగేష్




వాకథాన్ ను ప్రారంభిస్తున్న జిఎంకె. నగేష్

గాజువాక (విజయ భాను న్యూస్): హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖ రిఫైనరీ ఆధ్వర్యంలో స్వచ్ఛ పక్షోత్సవాలను శనివారం ఉదయం ప్రారంభించారు. స్కిల్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్లో స్వచ్ఛభారత్ కార్య క్రమాన్ని హెచ్ఐసిఎల్ జిఎం(హెస్ఆర్) కె.నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ 'మన విశాఖ-స్వచ్ఛ విశాఖ' నినాదంతో 15 రోజుల పాటు వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. యువత, విద్యార్థుల భాగస్వామ్యంతోనే ఇటువంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు. విశాఖను స్వచ్ఛంగా తీర్చిదిద్దడం, పర్యావరణహితంగా నడచుకోవడంపై విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. విశాఖ నగరాన్ని సుందర నగరంగా, పర్యాటక ధామంగా తీర్చిదిద్దడానికి స్వచ్ఛత ఎంతో ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. ప్రతీ వ్యక్తి భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా విద్యార్థుల్లో స్వచ్ఛభారత్ స్ఫూర్తిని నింపుతూ నిర్వహించిన వాక్థానన్ను ఆయన ప్రారంభించారు. నగర వాసులకు స్వచ్ఛభారత్పై మరింత అవగాహన కల్పించే విధంగా విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో హెచ్ పిసిఎల్ అధికారులు, ఎసిఐ అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# వైజాగ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి సత్యనారాయణ కు ఘన సత్కారం



గాజువాక (విజయభాను న్యూస్): గాజువాక కోర్టులో న్యాయమూర్తి సత్య నారాయణ మూడు సంవత్సరాలు అనేక సేవలను అందించి, న్యాయ పరంగా ఎన్నో ఉన్నతమైన తీర్పులను ఇచ్చి గాజువాక బార్ డెవలప్మెంట్ కోసం ఎంతో కృషి చేసి వైజాగ్ కోర్టులో తన సేవలందించిన జడ్జి సత్యనారాయణ కు శుక్రవారం పదవీ కాలం పూర్త యిన సందర్భంగా ఆయనకు శనివారం వైజాగ్ బార్ అసోసియేషన్ అద్వైర్యంలో ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి, పుష్పగుచ్ఛాన్నిచ్చి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జడ్జి సత్యనారాయణ మాట్లాడుతూ తన సర్వీసులో న్యాయ పరంగా ఎన్నో తీర్పులు ఇచ్చానని న్యాయవాదుల అందరూ తనకు సహకరించారని తన న్యాయ వృత్తి ముగించకుండా ఇప్పుడు వేరొక కోర్టులో తనకు జడ్జ్ గా అవకాశం రావడం చాలా సంతోషకరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండిబోయిన లక్ష్మి న్యాయవాది నవ్య శ్రీ న్యాయవాది ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో వైజాగ్ బార్ అధ్యక్ష కార్యదర్శులు బార్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

### కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న సిఐ పెదిరెడ్ల



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ:లంకెలపాలెం జంక్షన్ లో శనివారం ఉదయం సుమారు 07.00 గంటల సమయంలో హైవే మీద జరిగిన రోడ్ ప్రమాదంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినాడు అని పరవాడ పోలీసులు తెలిపారు.. దీనికి సంబంధించి పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు తెలిపిన వివరాలు ప్రకారం సదరు వ్యక్తి స్కూటి మీద గాజువాక వైపు నుండి అనకాపల్లి వెళ్తూ, మరిడిమాంబ గుడి దగ్గరలో ఆగి ఉన్న లారీ ని డీ కొట్టడం వలన ఈ ప్రమాదం జరిగింది అన్నారు. ఈ ప్రమాదంలో చనిపోయిన అబ్బాయి తన పేరు గాంధారి కార్తిక్ అని, వాళ్ళ నాన్న ఎక్సైజ్ డిపార్టుమెంటులో పని చేస్తున్నారని, వాళ్ళది తెలంగాణా రాష్ట్రము అని చెప్పినాడు అన్నారు. ప్రాదమిక విచారణలో ఈ అబ్బాయి విశాఖపట్నం 1 టౌన్ ఏరియాలో రెండు మొబైల్ ఫోన్ లు మరియు ఇప్పుడు ప్రమాదానికి గురి అయిన స్కూటీని దొంగతనం చేసి పారిపోతున్నట్లుగా తెలిసింది. (గమనిక: ఈ వ్యక్తికి గతంలోనే ఎడమ చాతీ పై బాగంలో భుజం దగ్గర గాయం అయ్యి ఉంది.)మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఅర్ ఏరియా హాస్పటల్ మార్చురీలో భద్రపరచడమైనది అన్నారు. పూర్తి వివరాలు తెలిసిన వాళ్ళు పరవాడ పోలీస్ స్టేషన్ 08924247233 నెంబర్ కి ఫోన్ ద్వారా గాని, నేరుగా పరవాడ పోలీసుస్టేషన్ కు వచ్చి సంప్రదించగలరు అన్నారు.

# మానసిక వికలాంగురాలు పై అత్యాచారం ?

## -అత్యాచార ఘటనపై జరుగుతున్న విచారణ




గాజువాక (విజయభాను న్యూస్ ): పోలీసు స్టేషన్ పరిధి పాతగాజువాక లో 20 సంవత్సరాల మానసిక వికలాంగురాలైన యువతిపై శుక్రవారం రాత్రి అత్యాచారం జరిగిందని తమకు ఫిర్యాదు అందిందని గాజువాక పోలీసు అధికారులు తెలిపారు. 20 ఏళ్ల యువతిపై అత్యాచారం జరిగిందని పోలా రమణమ్మ అనే మహిళ తమకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే కేసు నమోదు చేసి బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం కేజీహెచ్కు తరలించామని చెప్పారు. పాత గాజువాకలో బజాజ్ షో రూమ్ మేడపై ఈ ఘటన జరిగిందని తెలిపారు. విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# బిల్లకోట భీమవరం మధ్యలో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని పూర్తి చేయాలి

## జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి




అనంతగిరి (విజయభాను న్యూస్) : నేడు పాడేరు ఐటిడిఏ పాలకవర్గ సమావేశంలో అనంతగిరి మండలం, గుమ్మకోట పంచాయతీ జీసిసి ఛైర్పర్సన్ శోభా స్వాతి రాణి స్వగ్రామం భీమవరం కి వెళ్ళే దారిలో (బిల్లకోట భీమవరం మధ్యలో ) అసంపూర్తిగా మిగిలి ఉన్న బ్రిడ్జీని సకాలంలో పూర్తి చేయకపోవటం వలన వర్షాకాలంలో చుట్టూ ఉన్న గిరిజన గ్రామాలలో చాలా ఇబ్బందులు పడుతున్నారని వర్షం పడితే బస్సు కుడా రావడంలేదని,గరుగు బిళ్ళి పంచాయతీ లో గరుగుబిళ్ళి ఆంధ్ర రహదారిలో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జీను త్వరగా పూర్తి చేయ వలసిందిగా కోరిన లిలిగిరిజన సహకార సంస్థ చైర్ పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి లిదీనిపై స్పందించిన జిల్లాకలెక్టర్ మొదటి ప్రాధాన్యత లో చేయమని అధికారులకు చెప్పారు.

# పాడి రైతులకు అండగా హెరిటేజ్ డెయిరీ

## మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పాడిరైతులకు అన్నివేళలా హెరిటేజ్ డెయిరీ అండగా ఉంటుందని అచ్యుతాపురం శాఖా హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. యలమంచిలి మండలం పురుషోత్త పురం గ్రామంలో హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న పాడిరైతు రాజాన కన్నతల్లి ఆవు కొన్ని రోజుల కిందట మృతి చెందింది. శనివారం ఆ రైతుకు మేనేజర్ కూండ్రపు శేషు 40 వేలు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడిరైతు పశువుకు కృత్రిమ గర్భధారణకు రాయితీ పై రూ.50 అదేవిధంగా కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ) రాయితీ పై రూ. 500 లకు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా హెరిటేజ్ లో సభ్యత్వం ఉన్న పాడిరైతు యాక్సిడెంట్లో మరణించినట్లయితే రెండు లక్షల రూపాయలు , సహజంగా మరణిస్తే రూ. 50 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలు సంఘ అధ్యక్షుడు బంధం శీను, పాడిరైతులు ఆర్ శ్యామల, ఆర్ వెంకట రమణ, ఆర్ అప్పలకొండ, ఆర్ చిన్న మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయ జిసిసి మేనేజర్‌గా బి.వెంకటేష్ బాధ్యతలు స్వీకరణ



సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయ భాను న్యూస్). అరకులోయ జిసిసి నూతన మేనేజర్ గా బి. వెంకటేష్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మేనే జర్ వెంకటేష్ విలేకరులతో మాట్లాడుతూ అరకు లోయ జి సి సి పరిధిలో ఉన్న డిఆర్ డిపో.లో పనిచేస్తున్న సేల్స్ మెన్లు డీలర్లు ఎస్ ఎ జీ. లతోపాటు సమన్వయంచేసుకుంటూ ప్రజలకు అన్ని విధా లుగా సహాయ సహకారాలు చేసుకుంటామన్నారు అంతేకాకుండా గతంలో మాదిరిగానే అరకు జీసీసీ పరిధిలోగల డిపోల ద్వారా నెలకు నిత్యవసర సరుకులు క్రమంగా అందేలా అరచు డిపోలను తనిఖీ నిర్వహిస్తామన్నారు పదవీ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో సూపర్డెంట్ ఓలేసి. గా సి. యూనిట్ మేనేజర్ కోటేశ్వరరావు జిసిసి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు , బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

## సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు

అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం తీసుకోవాలని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురం శివారు కొనెంపాలెం అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్న అమృత హస్తం పథకం ద్వారా గర్భిణీలకు, బాలింతలకు మధ్యాహ్న భోజనం పథకం కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు అన్న అమృత హస్తం పథకం ప్రవేశపెట్టారని అన్నారు.

# ఇంటలెక్చువల్ ప్రోపర్టీ రైట్స్ పై అవగాహన

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి మండలం దాకమర్రి రఘు ఇంజి నీరింగ్ కాలేజీ లో శుక్రవారం ఇంటలెక్చువల్ ప్రోపర్టి రైట్స్ పై భారత ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫాకల్టీ కి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యా( కమం లో ప్రభుత్వం ద్వారా నియమిం చబడిన జీ సాయి వైభవ్ ఎగ్జామినార్ పేటెంట్స్ డిజైన్స్ మద్రాస్ వారు అవగాహన కల్పించారు ఈ. సందర్భంగా వారు మాట్లా డుతూ మనిషి యొక్క ప్రతి ఆవిష్కరణ ను పేటెంట్స్ రూపంలో హక్కులను పొందాలని దాని ద్వారా స్వయం వికాసం దేశ ఆర్థికా భివృద్ధి పొందవచ్చని తెలియజేసారు. ఇప్పటికే ఈ విషయం లో ఎన్నో దేశాలు మన కంటే ఎంతో ముందున్నాయని దేశం యువత ఈ విషయంలో దృష్టి సారించి వారు చేసిన ప్రతి ఆవిష్కరణను నిష్పత్తం చేస్కోడాన్ని ఆలోచించాలనీ తెలియజేసారు. ఏ విదంగా పేటెంట్ పొందవచ్చు వాటికి కావలసిన పత్రాలు పొందటానికి కావలసిన రుసుములు అన్నీ విషయంలపై అవగాన కల్పించారు.ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ జమలేశ్వర్ కుమార్, కన్వీనర్ ప్రసాద్,ప్రిన్సిపాల్ శ్రీనివాసు,వైస్ ప్రిన్సిపాల్ విజయకుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వై సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి జన్మదిన వేడుకలు

భీమునిపట్నం(విజయభాను న్యూస్): వై సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటరీ పార్టీ లీడర్ వి. విజయసాయి రెడ్డి కి జన్మదిన వేడుకలు స్థానిక అవంతి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డ్ కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు , 3వ వార్డు ఇన్చార్జి మైలపల్లి షణ్ముఖరావు, 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగ రావు , 1వ వార్డు అధ్యక్షులు జగ్గుపిల్లి ప్రసాద్ , పిఎసిఎస్ చైర్ చైర్మన్ అక్కరమాని రామునాయుడు, మూడవ వార్డు ప్రధాన కార్యదర్శి పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, నూకాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్లు కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు, బీసీ సెల్,ఎస్సీ ఎస్సీ సెల్, ప్రచార, వికలాంగుల కమిటీ అధ్యక్షులు కోండ్రు రామసూరప్పుడు, అనపర్తి సూర్యప్రకాశ్రావు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, బోని శ్రీనివాసరావు,గొరపల్లి సన్యాసిరావు , చెల్లూరి గౌరి నాయుడు, ,వాసుపల్లి ఎల్లాజీ రావు( రంగ) , కర్రోతు నాగేంద్ర కుమార్, బాకీ రమణారెడ్డి, గుండాసు మధు నాయుడు, డింగి దుర్గారెడ్డి, వాడమొదుల జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం మోదీ సభను జయప్రదం చేయండి : -నానాజీ పిలుపు



కాట్రేనికోన(విజయభాను న్యూస్) : : కాట్రేనికోన మండల పరిసర ప్రాంతాల్లో ప్రతి గృహానికి వెళ్లి భీమవరంలో అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణకు విచ్చేస్తునటువంటి భారత ప్రధాని నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయాలని కాట్రేనికోన సెంటర్ పలు గ్రామాలలో కరపత్రాలను పంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు వచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మేకల లక్ష్మణ్ గ్రంధి నానాజీ మండల బిజెపి అధ్యక్షులు మట్ట సూరిబాబు. గ్రంధి నాని బాబు కొత్తలంక సురేష్ మల్లాడి రాధాకృష్ణ మట్టపర్తి సాయి కే.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : డిఎల్‌డిఎ చైర్మన్ భీమిలీ జెడ్పిటిసీ గాడు వెంకటప్పుడు పుట్టిన రోజు వేడుకలు మండలం లో ఆయన అభిమానులు ఘనంగా నిర్వ హించారు. పలు సేవా కార్యక్రమాలుకి శ్రీ కారం చుట్టారు. అందులో భాగంగానే తగరపువలస అంబేద్కర్ జంక్షన్ కూడలి లో సాయిరాం కుకింగ్ & కేటరింగ్ టి.పి రాజు ఆద్వర్యంలో సుమారు 500 మంది పేదలకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా భీమునిపట్నం సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమం లో

నీలాపు సూర్యనారాయణ, గాడు అప్పలనాయుడు మాకాల వెంకట అప్పారావు, సురాల వెంకట రావు, కనకల త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా యువ మోర్ఛ విశాఖ జిల్లా కార్యవర్గ సమావేశం



విశాఖపట్నం (విజయభాను న్యూస్ ) : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శని వారం భారతీయ జనతా యువమోర్చ విశాఖ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కాళ్ళ అశోక్ కుమార్ అధ్యక్ష తన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్ర మోహన్ విచ్చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మోహన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ యువతకు పెద్ద పీట వేస్తున్నదని, అందరూ చురుకుగా అన్ని కార్యక్రమాలలో పాల్గొని అధికార వైసీపీ పార్టీకి విశాఖ జిల్లాలో ప్రత్యామ్నాయ శక్తి గా ఎదగాలని తెలియజేశారు. తెలంగాణ కు ఆంధ్రప్రదేశ్ కు పెద్ద దూరం లేదని, రాబోవు రోజుల్లో భారతీయ జనతా పార్టీ ఆంధ్రా లో కూడా అధికారం లోకి రాబోతుందని అందుకు అందరం పూర్తి స్థాయి లో పార్టీ ని పటిష్ఠం చెయ్యాలని సూచించారు. కుల మత వర్గ ప్రాంతాలకి అనుబంధం లేకుండా ఎదగాలని కోరిక వున్న ప్రతి యువకున్ని నాయకునిగా తీర్చి దిద్దే బాధ్యత తీసుకుంటానని ఉత్సాహం ఉన్న యువకులను పెద్ద సంఖ్యలో యువమోర్చ లోకి ఆహ్వానం పలకాలని కోరారు.

ఈ కార్యక్రమం లో యువమోర్చా రాష్ట్ర నాయకులు నరేంద్ర, రాజు, ధోని నాగరాజు, పోటు మహేష్, బావిశెట్టి కిరణ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టా శ్రీధర్, కొండా ప్రసాద్ మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# నిద్రాణ సమాజాన్ని మేధావులు మేల్కొలపాలి

-రిటైర్డ్ విశాఖ జిల్లా జడ్జి వి.జయసూర్య



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నిద్రాణ సమాజాన్ని మేధావులు ముఖ్యంగా న్యాయ వాదులు మేల్కొల పాలని రిటైడ్ విశాఖపట్నం జిల్లా జడ్జి వి జయసూర్య పిలుపు నిచ్చారు. విశాఖ పట్నంలోని అంబేద్కర్ భవన్ లో 'అంబేద్కర్ ఆశయాలు-రాజ్యాధికార పరంపర- న్యాయవాదుల పాత్ర' అంశంపై శనివారం సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జయసూర్య మాట్లాడుతూ...

బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలను రాజ కీయంగా అనగతొక్కుతున్న క్రమంలో అందరూ జాగృతమై, చైతన్య స్ఫూర్తితో నిలదీయడానికి ఇదే సరైన తరుణమని,ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందని ఉద్బోధించారు. పాలితులుగా మిగిలిపోయిన నా ప్రజలు,పాలకులుగా మారాలని కలలుగన్న డా.అంబేద్కర్ రాజ్యాధికార సిద్ధికి న్యాయవాదులు, మేధావులు, మానవతా వాదులు ప్రధాన భూమిక పోషించాలని జయసూర్య పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బైపా అరుణ్ కుమార్ మాట్లాడుతూ,రాజకీయ అధికారం లేని ఏ పదవులు కూడా బడుగు బలహీన వర్గాల బ్రతుకుల్లో వెలుగులు నింప లేవని ఉద్ఘవించారు.

ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ లు టి.గోపాలరావు, జి. వెంకన్న,రిటైర్డ్ ఐపిఓఎస్ డా.ఎం వెంకటేశ్వర్లు,న్యాయవాదులు జి.జయప్రకాష్ బాబు, పి వెంకట రామకృష్ణ, సిహెచ్ రాంబాబు, ఐఎం అహ్మద్ వేదికనలంకరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు కదిరి రాము, కెవిఎన్ శశికళ, టీవీ రమణ, పైలా శ్రీనివాసరావు, ఎస్ మురళీకృష్ణ, జి.సుబ్బారావు, టి.బోసు బాబు తో పాటు, పలువురు న్యాయవాదులు, అంబేద్కరీయులు, పూలే యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## జగనన్న పాలకేంద్రములు - ఆర్థికస్వావలంచిన కేంద్రములు

### పరవాడ ఎంపిడిఒ హేమసుందర్ రావు



పరవాడ (విజయభాను న్యూస్) : జగనన్న పాలవెల్లువ కేంద్రాలు ద్వారా పాడి రైతులకు ఆర్థిక, భరోసా చేకూర్చడం జరుగుతుంది అని పరవాడ ఎంపిడిఒ హేమసుందర్ రావు అన్నారు. శనివారం అయన విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ ఈ మండలంలో 12 అర్ బికె (రైతు భరోసా కేంద్రాలు )ల పరిధిలో 15 జగనన్న పాల వెల్లువ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఇవి మే, నెల 21వ తేదీన ప్రారంభించబడినవి అన్నారు. నాటి నుండి సదరు కేంద్రములలో పాడి రైతులకు ఇతర డైరీల కంటే అధిక రేటు, లీటరుకు సుమారు 5 రూపాయల నుండి 7 రూపాయల వరకు అదనపు లాభం చేకూరుతోంది అన్నారు. పాడి రైతులకు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకే మొత్తం జమ చేయుటజరుగుతోంది అన్నారు. మరియు లబ్దిదారులకు తక్కువ వడ్డీ రేటుతో పాడి పశువులు కనుగోలు కోసం ఋుణ వసతి ఏర్పాటు చేయదగినది అన్నారు. మరియు పశువులకు సంబం దించిన పౌష్టికాహారం ఈ కేంద్రాల ద్వారా అందజేయబడుతుంది అన్నారు. పశువులకు అనారోగ్య సమస్యలకు ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్ చే ప్రత్యేక వైద్య శిభైరంలు ఏర్పాటు చేయబడుతున్నాయి అన్నారు. మండలంలో ప్రతి రోజు 15 కేంద్రముల ద్వారా సుమారు 800 లీటర్లు పాల సేకరణ జరుగుచున్నవి అన్నారు. లబ్దిపొందిన రైతులు 211 మంది, అలానే ఇందుకు సంబంధించి పాల తనిఖీలు, రైతుల డేటా, చెల్లింపులు ఆన్‌లైన్ విధానం ద్వారా చేపట్టబడుతున్నాయి అన్నారు. పి. బోనంగి, ధర్మరాయుడుపేట, పాల కేంద్రాలు ప్రతి పూట 200 లీటర్లు సేకరణ జరుగుతోందన్నారు అన్నారు. మరియు కొన్ని కేంద్రాలు 150-200 లీటర్లు మధ్య పాల సేకరణ జరుగుచున్నది అన్నారు. పాడి రైతులకు పశు వులకు, భీమా సదుపాయం మరియు ఇతర సదుపాయములు కూడా అందుబాటులో ఉన్నాయి అన్నారు. కావున పరవాడ మండలంలో గల పాడి రైతులందర ఈ కేంద్రాలను ఉపయోగించుకొని ఆర్థికస్వావలంబన ఆర్థిక ˊస్వావలంబన పొందుటకు వీలుక లుగుతుంది అన్నారు. ఈ పాల సమీకరణ సుమారు 12 గంటలు లోపుఅచ్యుతాపురం డైరీకి పాలను పంపుట జరుగుతుంది అని ఎంపిడిఒ హేమసుందర్ రావు తెలిపారు.

## పెంచిన ఆర్టీసీ ఛార్జీలు తగ్గించాలి

### టీడీపీ ఇంఛార్జ్ కోరాడ రాజబాబు

భీమునీపట్నం (విజయభాను న్యూస్) : వైసీపీ ప్రభుత్వం తీసుకున్న ఆర్టీసీ చార్జీలు పెంపు నిర్ణయం అమానుషమని ఇప్పటి వరకు పెంచిన గ్యాస్ పెట్రోలు నిత్యవసర సరుకులు విద్యుత్ చార్జీలు పెంపుతో ప్రజలు చాలా ఇబ్బందులు పాలవుతున్నారు ఇదివరకే 2019 లో 675 కోట్ల రూపాయలు ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజలపై మరలా 13-04-2022 లో 1500 కోట్లు పెంచి ఇప్పుడు డీజిల్ సెస్ రూపంలో ఆర్టీసీ చార్జీలు 820 కోట్లు పెంచి మొత్తం 2995 కోట్లు భారం ప్రజలపై మోపి సామాన్యుల నడ్డి విరిచారని కక్ష కట్టి వేధిస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రవర్తిస్తున్నారు తప్పుడు నిర్ణయాలతో అన్ని నిత్యవసర సరుకులు దారుణంగా పెంచి సామాన్యుడిపై బాదుడు ని ప్రజలు ఎలా అర్థం చేసుకోవా లని సామాన్యుడు బ్రతుకు ఈ ప్రభుత్వ హయాంలో

అత్యంత భారంగా మారిందని ఇప్పటికైనా కళ్ళు తెరిచి పెంచిన ఆర్టీసీ చార్జీలను వెంటనే తగ్గించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరఫున భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు డిమాండ్ చేశారు.

## ఆకట్టుకున్న మెలోడీ సినీ సంగీత విభావరి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కళాభారతి ఆధ్వర్యంలో మెలోడీ క్రియేటర్స్ వారి ఆధ్వర్యంలో నూటికో కోటికో ఒక్కరు పేరున నిర్వహించిన సినీ సంగీత విభావరి అందర్నీ ఆకట్టుకుంది కార్యక్రమాన్ని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు ప్రారం భించారు.

అనంతరం యన ప్రసంగిస్తూ ఎన్టీఆర్ నటుడిగా మంచి గుర్తింపు పొంది ముఖ్య మంత్రిగా తెలుగు భాష అవునత్యానికి వారు చేసిన సేవలను కొనియాడారు.

గౌరవ అతిథిగా టీవీ మౌలేశ్వరరావు విశిష్టత తిథులుగా పి రవికుమార్ డి దివాకర్ కె రాజు ఫణి స్వామి, సన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు సినీ సంగతి విభావరికి సంస్థ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ కార్య దర్శి ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ప్రోగ్రాం కన్వీనర్ కడలి సారధ్యం వహించగా గాయని గాయకులుగా కడలి ప్రభాకర్ ఎంఎస్ మాధవ్ పండరి కుమార్ ఆచారి శివరాం ప్రసాద్ రామకృష్ణ భూపతి రావు త్యాగరాజు ఎస్ ఎస్ ఎన్ రాజు అభినయ్ శైలజ మీరజ్ జ్యోతి రాధా రాజేశ్వరి నిహారిక నీలిమరాణి సత్య శ్రీ నిషిత కృష్ణ హారిక సుధారాణి తది తరులు ఎన్టీఆర్ నటించిన పలు తెలుగు చలనచిత్రాలలోని గీతాలను మధురంగా ఆలపించారు

భూపతి రావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## అపూర్వ ఆదరణ, ఘన స్వాగతాలతో అధీఫ్ రాజ్ కు ప్రజలు బ్రహ్మారధం

### గడప గడపకు మన ప్రభుత్వం రెండో రోజు కార్యక్రమం




పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం గొర్లివాన్నిపాలెం పంచాయితిలో శుక్ర వారం విరామం అనంతరం శనివారం సాయం త్రం రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తిరిగి ప్రారంభమైనది. గ్రామానికి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ విచ్చేసిన సందర్భంగా గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మీ ఎరుకు నాయుడు ఘన స్వాగతం పలికారు. గొర్లివాన్ని పాలెం కొలని, బృందావన్ నగర్, దిబ్బల గొర్లివాన్నిపాలెం గ్రామాల్లో పర్యటించిన పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ కు ప్రజలు అడుగగుఅడుగునా బ్రహ్మరధం పట్టారు. ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ గడప గడప కు తిరుగుతూ సి.ఎం జగన్ పాలన లో ఈ మూడేళ్లు లో మన ప్రభు త్వంలో అందిన సంక్షేమ పథకాలు వివరించారు. పథకాల అమలు లో ఏవైన ఇబ్బందులున్నాయా అని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. గొర్లివాన్నిపాలెం పంచాయతీ లో ఒక ఇంటికి 18 లక్షల రూపాయలు మన ప్రభుత్వం లో సంక్షేమ లబ్ధి అందింది అని ఆ ఇంటి ఇల్లాలు సంతోషం తో జగన్ గారి ని ఆశీర్వదించిన తీరు ఎమ్మెల్యే అదీప్ రాజ్ ని ఆనందానికి గురి చేసింది అన్నారు. ప్రజలకు ఈ రకమైన లబ్ది చేకూరడం జగన్మోహన్ రెడ్డి పార్టీ రహిత సంక్షేమ పాలన లో ప్రజలు అందరు సంతోషం గా ఉన్నారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ఎమ్మెల్యే గా పని చేయడం చాలా ఆనందంగా ఉంది అని వ్యక్తం చేశారు.పెందుర్తి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విదంగా సంక్షేమం,అభివృద్ధి అమలు అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ సభ్యులు పైల సన్యాసిరాజు , మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పల నాయుడు,గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు , ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింత కాయల సుజాత ముత్యాలు, నాయుడు పాలెం సర్పంచ్ కే. వరలక్ష్మి సీతారామయ్య, గొర్లివాన్ని పాలెం ఉప సర్పంచ్ గొర్లి రామారావు, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, పి.బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు,పరవాడ ఎంపీడీఓ హేమ సుందరరావు, ఇఏఅర్ డి పద్మజ , డ్వాక్ర ఎపి ఎమ్ సాయి రమేష్ , పిఅర్ ఐ ఎఇ గండి రామా రావు, అర్ డబ్ల్యూయస్ ఎఇ షణ్ముఖ, అర్ ఇసి యస్ ఎఇ శేష సాయి, అర్ ఐ రామారావు, విఅర్ ఒ అప్పారావు, హౌసింగ్ ఎఇరెడ్డి , అగ్రి కల్చర్ ఏఒ చంద్రావతి, పంచాయతీ కార్యదర్శి త్రినాధ్, వై.సి.పి నాయకులు బండారు కృష్ణ బాబు, పైల రాధా కృష్ణ,పైలా బొబ్బిలి సత్తిబాబు, అయ్య బాబు, గంగరాజు, పైల రేగారావు, బండారు శ్రీను, బుగిడి గోవింద్,కోరుకొండ రమణ, పల్లా గోవింద్, పొలిరెడ్డి అప్పారావు, పొలిరెడ్డి వెంకట రావు, ఇల్లపు ప్రవీణ్ గంగాధర్, వాలంటీర్ లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీ గో బ్యాక్... రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

హైదరాబాద్ : ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటనకు నిరసనగా తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు మిన్నంటాయి. ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు నిరసనకు దిగాయి. ఎస్సీ వర్గీకణను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలు యాదాద్రి జిల్లా చౌటుప్పల్ సమీపంలోని ధర్మోజీగూడ వద్ద జాతీయరహదారిపై ధర్నా చేపట్టారు. టైర్లు కాల్చివేసి రోడ్డుపై బైటాయించారు. మోడీ గో బ్యాక్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. దీంతో విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.



# నీరసాన్ని.. తగ్గించే బెస్ట్ ఫుడ్స్...



వికారం అనేది నిజంగానే సమస్యాత్మకం కవాచ్చు. మీరు ఆహారం చూసినప్పుడు, మీరు వాంతివస్తున్నట్లు భావించడం మరియు వెంటనే ఆహారాన్ని తినకూడ దనో కోరికను మీరు స్టాప్ చేస్తారు. అయితే, మీరు వికారాన్ని నివారించడానికి కేవలం మీరు ఆహారాన్ని తినకుండా మాస్తే అది శరీర ఆరోగ్యానికి మరింత హాని కలుగజేస్తుంది. మీలో వికారం కలగడానికి అనేక కారణాలు ఉండవచ్చు. అది మీ పొట్టలో పండ్లు, అసిడిటి, ప్రెగ్నెన్సీ లేదా స్టొమక్ అప్ సెట్ వంటివి కారణం కావచ్చు. వికారం మరియు కడుపు నొప్పి వంటివి అజీర్ణంతో సహా వివిధ ఆరోగ్య పరిస్థితులు మరియు ఫుడ్ పాయిజన్, వైరల్ గాస్ట్రో వంటివి బయటపడవచ్చు. ఇంకా అజీర్తి లేదా స్టొమక్ అప్ సెట్, అజీర్ణం వంటివి మీరు తీసుకొనే ఆహారం చాలా వేగంగా తినడం, అతిగా తినడం, లేదా కొవ్వు ఎక్కువగా ఉండే ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం, కారం లేదా గ్రీస్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల చాలా తరచుగా సంభవించే ఒక సాధారణ సమస్య వికారం. వికారంతో బాధపడుతున్నప్పుడు, మీకు ఏమి తినాలనిపించదు. వికారంగా ఉన్నప్పుడు తినేవాటిని చూసినాకూడా వెంటనే వాటిని పడేస్తారు. మీరు వికారంగా భావిస్తున్నట్లైతే, మీరు జాగ్రత్తగా ఉండాలి. మీరు ఎటువంటి ఆహారం తీసుకోవాలో వాటి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఘుమఘుమలాడే కొన్ని ఆహారాలు(అరోమా వాసనలు) కూడా మీలో వికారం కలిగేలా చేస్తాయి. కాబట్టి మీరు వికారంతో బాధపడు తున్నప్పుడు మీకు ఉపశమనం కలిగించేందుకు కొన్ని ప్రత్యేకమైన ఆహారాలున్నాయి. ఉదాహరణకు, జ్యూసీగా ఉండే ఆపిల్ తినడం వల్ల మీ మానసిక స్థితిని తగ్గిస్తుంది మరియు వికారం, వాంతులను నిరోధించే శక్తిని మీకు అంధిస్తుంది. అదేవిధంగా, నిమ్మరసం కూడా ఈ సమస్యను తగ్గిస్తుంది. మీరు వికారంతో బాధపడుతున్నప్పుడు తీసుకోవల్సిన కొన్ని ఆహారాలను ఇక్కడ అందిస్తున్నాం, వాటిని పరిశీలించండి...

**ఆపిల్స్:** పుష్కలమైన విటమిన్స్ మరియు మినరల్స్ ఉండే ఈ జ్యూసీ ఫ్రూట్ వికారానికి మంచి విరుగుడుగా పనిచేస్తుంది. మరియు మొత్తం ఆరోగ్యానికి చాలా ఆరోగ్యకరం మరియు స్టొమక్ అప్ సెట్ అనేది ఉండదు.

**అల్లం:** మంచి వాసనతో కూడిన ఈ ఆరోమా ఫ్లేవర్ అల్లం వికారం నుండి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. మీకు వికారంగా ఉన్నప్పుడు, చిన్న అల్లం ముక్కను నోట్లో వేసుకోవడం కానీ లేదా అల్లం టీ, అల్లం రసం వంటి వాటిని తీసుకోవడం వల్ల వికారం నుండి తక్షణ ఉపశమనం పొందవచ్చు.

ప్రోటీనుల లోపం వల్ల కూడా ఎక్కువగా వికారం పొదుతారు. నట్స్ లో బాదం మరియు పీనట్స్ వంటివి తీసుకోవడం వల్ల మీకు కావల్సినంత ఎనర్జీ అందివ్వడంతో పాటు వికారాన్ని నివారిస్తుంది.

**బిస్కెట్స్:** క్ర్యాకర్ బిస్కెట్స్ మరియు బ్రెడ్ వంటివి స్టొమక్ యాసిడ్స్ తో చాలా లేలికగా శోషణించబడుతాయి మరియు వికారం నుండి ఉపశమనాన్ని కలిగిస్తాయి.

**అరటిపండు:** బనాన్ తక్షణం ఎనర్జీని అందించే ఒక బూస్టర్. వికారం వల్ల మీరు ఎల్లప్పుడూ చాలా అలసట, శక్తి లేకుండా ఉన్నట్లు అనిపిస్తుంది. కాబట్టి తక్షణ శక్తి పొందడానికి మరియు వికారాన్ని నిరోధించడానికి అరటి పండ్లు చాలా ఉత్తమమైనవి. **రసాలు:** పండ్ల రసాలో ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అదే విధంగా వికారాన్ని తగ్గిస్తాయి. కాబట్టి మీకు నచ్చిన మీ ఫేవరెట్ ఫ్రూట్స్ ను ఎంపిక చేసుకొని, జ్యూస్ తయారుచేసి తాగడమే. గొప్ప ఎనర్జీ.

**నిమ్మరసం:** నిమ్మరసంలో అలసటను తగ్గించే శక్తిసామర్థ్యాలు మరియు శక్తిలేకుండా ఉన్నప్పుడు మీకు కావల్సిన ఎనర్జీన తక్షణం అంధించే గుణాలు నిమ్మరసంలో పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి కొంత నిమ్మరసం తాగి మీ శరీరానికి కావల్సిన హైడ్రేషన్ అందించి, అలసటను తగ్గించుకోండి.

**పండ్లు:** వికారాన్ని నివారించడం లేదా అదుపు చేయడానికి సిట్రస్ ఫ్రూట్స్ లోని ఆరోమా మరియు ఫ్లేవర్ బాగా సహాయపడుతాయి. కాబట్టి వికారం తగ్గించుకోవడానికి సిట్రస్ పండ్లను లేదా పండ్ల రసాలను తీసుకోండి.


# మేలైన వంటకానికి మెళకువలు

- వీలైనంత వరకు వంటకాల్లో ఉప్పు తగ్గించాలి. వేపుళ్ల జోలికి వెళ్లకపోవడం మేలు. తప్పదనుకుంటే నాన్‌స్టిక్ ప్యాన్‌లో తక్కువ నూనెలో పదార్థాలను వేయించవచ్చు.
- శాఖాహారమే ఉత్తమమని గ్రహించాలి. పప్పులు, సోయాబీన్సు, పాలు, పాల పదార్థాల ద్వారా మనకు కావాల్సిన ప్రొటీన్లు పొందవచ్చు. మాంసమే తినాల్సిన అవసరం లేదు. మాంసాహారంలో చేపలు ఉత్తమం.
- వంటకాల్లో వీలైనంత వరకు కొవ్వు పదార్థాలు లేకుండా చూడాలి. మీగడ, వెన్న, నెయ్యి, కొవ్వుతో కూడిన మాంసం తగ్గించాలి. నేతిలో, నూనెలో వేయించిన లేదా చేసిన కూరలు, మాంసం కూరలపై చమురును జాగ్రత్తగా తొలగించాలి. వేపుళ్లను బ్లాటింగ్ లేదా టిష్యూ పేపరులో చుట్టి వత్తితీయాలి. ☐ మీగడ తీసిన, వెన్న శాతం తక్కువగా ఉండే పాలను మాత్రమే పెద్దవారికి, వృద్ధులకు తాగనివ్వాలి. ☐ పొట్టు తీసిన, మెత్తన పిండి కంటే పొట్టుతో ఉన్న గోధుమ పిండి ఉత్తమమయింది.
- నూనెలో, నెయ్యిలో వేయించిన పరోటాల కంటే ఓవెన్‌ఓలో లేదా కాల్చిన పుల్కాలు ఆరోగ్యమైనవి. ☐ పెసరట్లు చేసేటప్పుడు పప్పు నుంచి పొట్టు పూర్తిగా తీయకూడదు. కొంత పీచు పదార్థం ఉండాలి.
- ఉడకబెట్టిన గుడ్ల నుంచి సొన తీసేసి కూరలు వండాలి. ☐ ఆవిరిలో వండే ఇడ్లీలు, అదే పిండితో నూనెలో వేయించే గారలె కంటే ఆరోగ్యకరమైనవి. ☐ పూరీలు, పకోడీలు, చేగోడీలు వంటివాటిని నూనెలో వేసిన తర్వాత ఆ నూనెను తిరిగి వాడకూడదు.
- అన్నం వార్చకుండా అత్తెసరు వండితే మంచిది. ☐ బెల్లం, పంచదార, నెయ్యి వాడకం తగ్గించాలి.
- ఆహారంలో సలాడ్లు, పండ్లు, మొలకెత్తిన గింజలు విరివిగా తీసుకోవాలి.




# కపాలభాతితో కాంతివంతమైన ఆరోగ్యం

**కపాలభాతి ప్రాణాయామం ఆడవారికి అనేక సమస్యల నుండి బయట పడటానికి చాలా సహాయపడుతుంది. ఒక నిర్దిష్ట సమయంలో అనేక భంగిమలను సాధన చేయవచ్చు. కపాలభాతి అనే పదం సంస్కృతం నుండి వచ్చింది. కపాల అంటే మస్తిష్కం అని,భాతి అంటే కాంతి లేదా మెరుపు అని అర్థం. ఈ భంగిమను అనుసరించటం ద్వారా చర్మంలో మెరుపు మరియు తాజాదనాన్ని గమనించవచ్చు.ఈ మార్పు అనేది ఒక్క రాత్రిలో రాదు. దీనిని సాధించటానికి చాలా కష్టపడాలి. యోగా వ్యాయామాలు శ్వాస నియంత్రణ మరియు సంతులనం నిర్వహణలో సహాయపడి శరీర అభివృద్ధిలో ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. ప్రాణాయామం శ్వాసతో సంబంధం కలిగి ఆరోగ్యకరమైన శరీరం,మనస్సు,ఆత్మలను అందిస్తుంది. ఈ శక్తివంతమైన భంగిమ ప్రాధమికంగా చైతన్యాన్ని నింపటంలో సహాయపడి,వ్యవస్థకు ఒక టానిక్ వలే పనిచేస్తుంది. అందువల్ల ఈ ప్రాణాయామం వల్ల కపాలం శ్వాసలో మెరుస్తూ మంచి శ్వాస తీసుకుంటుంది. నిర్దిష్ట సమయంలో కపాలభాతి వ్యాయామాన్ని సాధన చేయటం ద్వారా కాపాలానికి మంచి శ్వాసను అందించవచ్చు.**



కపాలభాతి టెక్నిక్ నిర్వహించటానికి దశలు:

1. ఈ భంగిమను ప్రారంభించటానికి మీరు ఒక సౌకర్యవంతమైన స్థానంలో కూర్చోవాలి. అలాగే వెన్నెముకను నిటారుగా ఉంచి, ఉదరాన్ని సాధ్యమైనంత వరకు సౌకర్యవంతంగా ఉంచాలి.

2. మోకాళ్ళపై చేతులను ఉంచాలి. మోకాళ్ళ మీద అరచేతులను ఉంచాలి.

3. పొట్ట కింద బాగంలో దృష్టి పెట్టాలి. మంచి పరిపూర్ణత సాధించడానికి అరచేతులను మోకాళ్ళ మీద నుంచి పొట్ట కింద బాగంలో పెట్టి, ధ్యానం చేయాలి.

4. ఇప్పుడు ముక్కు రెండు రంధ్రాల ద్వారా లోతైన శ్వాసను తీసుకోవాలి.

5. ఇప్పుడు అరచేతులతో పొట్టను శాంతంగా నొక్కి శ్వాసను నియంత్రించాలి.

6. గాలిని పీల్చటం ఆటోమేటిక్‌గా జరిగిపోతుంది. అందువల్ల గాలిని వదిలే క్రమం మీద దృష్టిని కేంద్రీకరించాలి.

7. మొదట 60 నుంచి 70 శ్వాసలతో ప్రారంభించాలి. ఆ తర్వాత 95 నుంచి 105 వరకు నిదానంగా పెంచుకుతూ వెళ్ళాలి. ఊపిరి అడ నట్టు అన్పిస్తే, ఆపి సాధారణ శ్వాస తీసుకోని మరల ప్రారంభించ వచ్చు.

8. ఈ ఆసనం వేసేటప్పుడు నోరు,ముక్కు రెండు అవయవాలు పనిచే స్తాయి. ముక్కు గాలి పీల్చుకోవటానికి మరియు నోరు గాలిని వదల టానికి సహాయపడుతుంది. ప్రతి రోజు 15 నుంచి 20 నిమిషాల పాటు చేస్తే మంచి పలితం కనపడుతుంది.

ఈ ఆసనం వలన కలిగే ఇతర ప్రయోజనాలు: సైనస్ ,ఊపిరితిత్తులు మరియు శ్వాస వ్యవస్థను శుభ్రం చేయడానికి సహాయపడుతుంది. అలెర్జీలకు వ్యతిరేకంగా పోరాడటానికి అవసరమైన శక్తిని ఇస్తుంది. ఉదర కండరాలు మరియు డయాఫ్రాగమ్ కు శక్తినిస్తుంది. ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది. పునరుత్పత్తి వ్యవస్థ పనితీరును క్రమపరుస్తుంది.

***జాగ్రత్తలుః***

గుండె సమస్యలు,ఉబ్బసం, అధిక రక్తపోటు, హెర్నియా ఉన్నవారు మరియు గర్భిణీలు ఈ ఆసనానికి దూరంగా ఉండటం మంచిది. ఈ భం గిమ ఆరోగ్యకరమైన జన నేంద్రియ వ్యవస్థకు అద్భు తంగా పనిచేస్తుంది. పున రుత్పత్తి కోసం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ భంగిమలను పుస్త కాల్లో చదివి లేదా ఫోటోలను చూసి చేయకూడదు. గురువు దగ్గర నేర్చుకొని మాత్రమే చేయాలి.


# జీవితంలో..సుఖ సంతోషాలే ఆయుష్కారకాలు

ఆయుష్షును పెంచుకునేందుకు సంతోషంగా ఉండటమేనని పరిశోధకులు చెబుతున్నారు. ఈ విషయం నమ్మవచ్చంటారా...!నిజమేనని చెబుతున్నారు మానసిక వైద్యనిపుణులు. ఎవరైతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతుంటారో అలాంటివారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. ఈ మధ్య జరిపిన పరిశోధనల్లో పై విషయం వెల్లడైందని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి ఆయుష్షును పెంచుకోవడానికి మందులు, మాకులు అవసరం లేదని వైద్యులు తెలిపారు. కేవలం హాయిగా జీవితాన్ని గడపడం వస్తే చాలంటున్నారు మానసిక వైద్యనిపుణులు.


దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే..అదేంటంటే... జీవితంలో ప్రతి చిన్న సమస్య వచ్చినాకూడా దానిని పెద్ద భూతద్దంలో చూసి చలించకూడదంటున్నారు మానసిక, ఆరోగ్య వైద్య నిపుణులు. జీవితంలో ఒడిదుడుకులు సహజమే. అలాగని ప్రతి చిన్న విషయానికి తల్లడిల్లిపోవాల్సిన అవసరం లేదంటున్నారు. జీవితంలో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు వాటిని సానుకూలంగా పరిష్కరించుకోవాలి. ఎవరైతే తమ జీవితంలో వచ్చే సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోగలుగుతారో అలాంటి వారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని, వారు జీవితంలో అనుకున్నది సాధించగలరని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు. మనిషిలో అరిషడ్వర్గాలు అనేటివి సహజంగా ఉండే లక్షణాలు. వీటిలో ఈర్ష్య అనే గుణం మనిషిలోని ఆయుష్షను క్షీణింపజేస్తుంది. దీంతో మనిషి త్వరగా మృత్యువుకు దగ్గరవుతుంటాడు. ఇప్పటివరకైతే కేవలం మనిషి ఆయుష్షుకు సుఖం అనేదిమాత్రం ఇదమిద్దంగాచెప్పలేమంటున్నారు వైద్యులు. కాని పరిశోధనల్లో తేలిన విషయాలేమంటే ఎవరైతే సుఖ సంతోషాలతో మానసికంగా ఆనందాన్ని పొందుతుంటారో అలాంటివారు జీవితాంతం ఆరోగ్యంగానూ, ఎక్కువ ఆయుష్షు వరకు జీవిస్తుంటారని మానసిక వైద్యులు తెలిపారు. దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే ...సానుకూల దృక్పథం(పాజిటివ్ థింకింగ్)తో ఆలోచించడం అలవాటు చేసుకోవాలి. మానసికంగా ఎవరైతే ఆనందంగా ఉంటారో, అలాంటివారు ఎక్కువ కాలం జీవిస్తారని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞుడు డాక్టర్. హావర్డ్ ఎస్. క్రైడ్ తెలిపారు. దీనికి ఆయన ఉదహరిస్తూ... మనో విశ్లేషణ సిద్ధాంతాలను రూపొందించిన సిగ్మండ్ ఫ్రాయిడ్ గురించి తెలియనివారంటూ ఉండరు. అలాంటి వ్యక్తి తన జీవిత కాలంలో సంతోషంగా గడిపినందులకే ఎక్కువ కాలం జీవించారని ఆయన తెలిపారు. 660మందిపై పరిశోధన చేసిన వారిని ప్రశ్నిస్తే వారి సమాధానం ఏంటంటే.. వారు చిన్నప్పుడు ఎంత ఆనందంగా ఉన్నారో...ఇప్పుడుకూడా అంతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతున్నారని తెలిపినట్లు పరిశోధనలో తేలిందని ఆయన వివరించారు. తమ వయసు ముదిరేకొద్దీ చాలా సంతోషంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నామని వారు సమాధానమిచ్చినట్లు క్రైడ్ తెలిపారు. నిరాశతో జీవితాన్ని గడిపేవారిలో రక్తపోటు సమస్య అధికంగా కనపడుతుంటుందని, నియమానుసారం ఆహారం తీసుకోకపోవడంతో శరీరంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. 3ఇలా నాలుగు సంవత్సరాలు జరిగితే మృత్యువుకు దగ్గరలోనే ఉన్నట్లు భావించాలని వైద్య నిపుణులు తెలిపారు.

## గుండెదడగా ఉందా...?

# అయితే ఇవి తినండి...



సాధారణంగా గుండె యొక్క స్పందనలను మనం గుర్తించలేము. గుండె దడను ఇంగ్లీష్ లో పాల్పిటేషన్స్ అని వ్యవహరిస్తారు. గుండె దడ అనగా తన గుండె తనలో వేగముగా కొట్టుకొంటున్నట్లు తోచుట. సాధారణంగా ఆందోళనగా ఉన్నప్పుడు, వ్యాయామం తరువాత కొందరిలో ఇది కొంతసేపు ఉంటుంది. గుండెదడ చాలాకాలంగా నిరంతరంగా కొనసాగేటట్లయితే దానివలన వచ్చే వ్యాధుల గురించి ఆలోచించాలి. వైద్యులను సంప్రదించి, మొదటి దశలోనే తగిన చికిత్స చేయించుకోవాలి. **గుండెదడకు కారణాలు పరిశీలించండి. 1. మానసిక ఒత్తిడి:** మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురైన సమయంలో గుండెదడ వస్తుంది. **2. రక్తహీనత:** దీనివలన శరీర కణజాలానికి ప్రాణవాయువు సరఫరా తగ్గి, దానిమూలంగా ఆయాసం, గుండెదడ వస్తాయి. ముఖ్యంగా అధిక శ్రమ చేసినప్పుడు వీటిలో గుండెనొప్పి కూడా వచ్చే అవకాశం వుంటుంది. **3. విటమిన్ లోపాలు:** విటమిన్ బి లోపం వల్ల వచ్చే బెరిబెరి అనే వ్యాధిలో కూడా గుండెదడ రావచ్చు. **4. థైరాయిడ్ గ్రంధి వ్యాధులు:** థైరాయిడ్ గ్రంధి ఎక్కువగా పనిచేసే హైపర్ థైరాయిడిజం లో అనూహ్యమైన రీతిలో బరువు తగ్గి, విరేచనాలు, ఆకలి ఎక్కువగా వేయడం, గుండెదడ కనిపిస్తాయి. **5. మెనోపాజ్ సమస్యలు:** కొందరు స్త్రీలలో బహిష్టులాగిపోయే దశలో హార్మోన్ ల విడుదలలో లోపం ఏర్పడడం వలన రక్తప్రసరణ గతి తప్పి గుండెదడ ఏర్పడుతుంది. **6. మందుల దుష్ఫలితాలు:** ఉబ్బసం కోసం వాడే కొన్ని మందులు గుండెదడను కలిగించే అవకాశం వుంది. **7. గుండె జబ్బులు:** గుండె కవాటాలు వ్యాధిగ్రస్తమవడం, గుండె కండరాలు బలహీనమవడం వంటి స్థితులలో గుండెదడ రావచ్చు ప్రతి రోజూ క్రమం తప్పకుండా కొంత సేపు నడుస్తుంటే.. గుండె ఆరోగ్యముగా పనిచేస్తుందని వైద్య నిపుణులు చెబుతుంటారు. కేవలం నడక మాత్రమే కాదు. ఆహరంలో చేసుకునే చిన్న చిన్న మార్పులు కూడా గుండెను ఆరోగ్యముగా ఉంచేందుకు తోడ్పడతాయి. ఆలాంటివే ఈ జాగ్రతలన్ని. వీటిల్లో కనీసం కొన్నింటినైనా ఆచరించగలిగితే మీకు మీరు మేలు సుకున్నవారవుతారు.



**ద్రాక్ష:** గుండెదడను దూరం చేయడంలో ద్రాక్షకు తిరుగులేదు. వీటిలోని పాలీఫేనాల్స్ అందుకు కారణం. అలాగే.. నల్లద్రక్షను కార్డియో ప్రొఎక్టర్స్ అంటాం. ఇవి బ్లడ్ గడ్డ కట్టకుండా కాపాడుతాయి. ద్రాక్ష లభించే కాలంలో ఎక్కువుగా తీసుకువడం మర్చిపోకండి.



**నిమ్మరసం :** గ్లాస్ గోరువెచ్చని నీటిలో మూడు చెంచాల తేనె, నిమ్మరసం వేసుకొని పరగడుపున తాగితే శరీరంలోని మలినాలన్నీ వెలుపలకి వచ్చేస్తాయని పెద్దవాళ్ళు చెబుతుంటారు.

ఇలా చేయడం వల్ల గుండెకు లాభం చేకూరుతుంది. గుండె ఆరోగ్యముగా, పటిష్టంగా ఉంచడంలో తేనె దివ్యఅవుశుధంలగా పనిచేస్తుంది.

కాబట్టి ఇకనుంచైనా తేనె కలిపిన నిమ్మరసాన్ని రోజు తప్పనిసరిగా తాగడం అలవాటు చేసుకోండి.



***యాలకులు:*** యాలకుల పొడి వేసిన టీ తాగుతున్న కూడా గుండెదడ తగ్గుతుంది

# ప్లీనరీలో 'ఉక్కు' ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలి

## - మంత్రి అమర్నాథ్ కు స్టీల్ ప్లాంట్ వై.ఎస్.ఆర్.టి.యు.సి.నేతల వినతి



మింది/గాజువాక (విజయభాను న్యూస్) : గుంటూరులో ఈ నెల 8న జరిగే వై.ఎస్.ఆర్.సి.పి. ప్లీనరీలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని విశాఖ స్టీల్ ప్లాంట్ వై.ఎస్.ఆర్.టి. యు.సి. నేతలు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను మింది గ్రామంలో ఆయన నివాసంలో శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఉక్కు పరిరక్షణ ఉద్యమం ఆరంభం అయినప్పటి నుంచి అమర్నాథ్ కార్మికులకు అండగా ఉంటూ, సంపూర్ణ మద్దతు తెలుపుతూ వస్తున్నారని ఇందుకు తమ కృతజ్ఞతలు తెలియచేస్తున్నామనీ విశాఖ స్టీల్ ప్లాంట్ వై.ఎస్.ఆర్.టి.యు.సి కార్యదర్శి మస్తానప్ప చెప్పారు. ఇటీవల జరిగిన గాజువాక నియోజకవర్గ, విశాఖ ఉమ్మడి జిల్లాల వైఎస్సార్సీపీ ప్లీనరీలలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసిన విధంగానే ఈ నెల 8 న గుంటూరులో జరిగే రాష్ట్ర వై ఎస్ ఆర్ సి పి ప్లీనరీలో కూడా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని కోరారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ కార్మిక నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక ప్రజా ప్రతినిధిగా కన్నా, స్థానికుడుగా, వ్యక్తిగతంగా కూడా విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ తనకు ప్రధానమైనదని, ఎన్నటికీ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా చూస్తానని భరోసానిచ్చారు.

ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీ తో పాటు, జీవీఎంసీ లోను తీర్మానం చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారని మస్తానప్ప తెలిపారు. రాష్ట్ర ప్లీనరీలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి మరోమారు రాష్ట్రవ్యాప్త చర్చకు తెర తీస్తామని మంత్రి హామీ ఇచ్చారని మస్తానప్ప తెలిపారు. మంత్రి అమర్నాథ్ ను కలిసిన వారిలో కర్రీ దాలినాయుడు, నల్లమిల్లి శ్రీనివాస రెడ్డి, గొందేశి రమణారెడ్డి, మార్టుపూడి పరదేశి, అండిబోయిన అప్పారావు, తోకాడ అప్పారావు, గెద్దాడ అప్పలరాజు, దాసరి పుల్లారావు, దామరోతు అప్పలరాజు మరిపి జగ్గారావు, సంపంగి ఈశ్వరరావు, సేనాపతి రాముడు, బోర శశిభూషణ్ రావు, గురుమూర్తి, కర్రి రత్నరాజు, చంద్రశేఖర్ శకునాల తదితరులు పాల్గొన్నారు.

# చెప్పారంటే... చేస్తారంతే..

## ఇదే సీఎం జగన్మోహన్ రెడ్డి నైజం

### ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస : సమర్థవంతమైన రాజు పరిపాలన లో ప్రజానీకమంతా సుభిక్షంగా ఉంటారని ఇది చరిత్ర చెప్పిన సత్యం అని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉన్నమాట వాస్తవమని ఆయన వెల్లడించారు. నవరత్నాలు పేరుతో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి, దేశానికి పాలనలో దిక్సూచిగా నిలిచారని ఆయన అన్నారు.శనివారం గ్రామ,వార్డు ఉద్యోగులు ప్రొబేషన్ ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే.ఈ నేపథ్యంలో ఆమదాలవలస పట్టణంలో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసే కార్యక్రమాన్ని స్థానిక మార్కెట్ యార్డ్ లో సచివాలయ ఉద్యోగులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ తమ్మినేని సీతారాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమనే విషయాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థకు రూపకల్పన చేశారన్నారు.ప్రజలకు పూర్తి స్థాయిలో అందించడమే దీని లక్ష్యం అన్నారు.సంక్షేమ పథకాలను మధ్యవర్తులు లేకుండా నేరుగా అర్హులైన వారికి దక్కడంలో సచివాలయ ఉద్యోగుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. సచివాలయాల నిర్వహణ కోసం 1,36,000 మందిని శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులుగా నియామక జరపారన్నారు.గడిచిన మూడేళ్లలో ముఖ్యమంత్రి ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా సచివాలయ ఉద్యోగులు విశేషమైన సేవలందించారన్నారు.కరోనా వంటి విపత్కర సమయంలోనూ సచివాలయ ఉద్యోగులు ప్రజాసేవలో నిమగ్నమై,మరణాల రేటు తగ్గించడంలో ప్రభుత్వ కీలక భాగస్వాములుగా నిలిచారని ఆయన కితాబిచ్చారు.సచివాలయ ఉద్యోగుల సేవలపై, కొలువులు పై అపహాస్యంగా మాట్లాడిన ప్రతిపక్షాలు.,, ఇటీవల జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో ప్రొఫెషన్ ఖరారు కావడం ఆనందదాయకం అన్నారు.

# బదిలీపై వెళ్తున్న జివిఎంసి అధికారులకు ఆత్మీయ వీడ్కోలు పలికిన మేయర్, కమిషనర్









విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విధుల పట్ల అంకితభావంతో పనిచేసి బదిలీపై వెళుతున్న జివిఎంసి అధికారులను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఘనంగా సన్మానించారు. శనివారం జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశతో కలిసి హొటల్ మేఘాలయలో ఏర్పాటుచేసిన సన్మానసభలో పాల్గొని బదిలీపై వెళ్తున్న జివిఎంసి అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా విధులపట్ల అంకితభావంతో పనిచేసి విశాఖ నగర అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్క అధికారికి కృతజ్ఞతలు తెలిపారు. విధులలో ఎంతో నిబద్ధతతో పనిచేసి ఇటు పాలకుల, అటు ఉన్నతాధికారుల మన్ననలు పొందారని, అధికారులకు బదిలీలు అనేవి సహజమని ప్రభుత్వానికి మీ సేవలు ఎక్కడ అవసరమో అక్కడికి బదిలీ చేస్తారని, ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో బాధ్యతగా విధులు నిర్వహించినట్లే, మీరు బదిలీపై వెళ్లే ప్రాంత అభివృద్ధికి, ఆ ప్రాంత ప్రజలకు, ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ అధికారులకు బదిలీలు తప్పవని ఎక్కడ పనిచేసినా అక్కడ మీ మార్కు కనిపించాలని, అంకితభావంతో పనిచేసి మీ పైఅధికారుల వద్ద మన్ననలు పొందాలని తెలిపారు. ఇంతకాలం నగరంలో ప్రజలకు మీరు చేసిన సేవలు అమోఘమని, ఏ ప్రాంతానికి వెళ్లినా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. మనం ఏ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నామో అదే మన జన్మస్థలంగా భావించి ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కొనియాడారు. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వైయస్సార్ సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు, టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ జివిఎంసికి విలువైన సేవలు అందించి బదిలీపై వెళ్తున్న ఉద్యోగులందరినీ అభినందిస్తున్నానని, ఇదే స్ఫూర్తితో మీరు బదిలీ అయిన ప్రాంతాలలో అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని, ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి ఉండాలని తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న అధికారులు మాట్లాడుతూ ఉద్యోగం పట్ల వారి వారి అభిప్రాయాలను, వారి అనుభవాలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు ఎస్.ఎస్. వర్మ, వై. శ్రీనివాస రావు, ప్రధాని ఇంజనీర్ రవికృష్ణ రాజు, ఇతర ఉన్నతాధికారులు, అధికారులు, బదిలీపై వెళ్తున్న అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## "స్వచ్ఛ విశాఖ" అంబాసిడర్ గా

# ఆర్.పి. పట్నాయక్

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు స్వచ్ఛ విశాఖఅంబాసిడర్ గా ప్రముఖులు, సినీ నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, చిత్ర దర్శకులు అయిన ఆర్.పి. పట్నాయక్ ను నామినేట్ చేయడమైనదని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జిలక్ష్మీశ తెలిపారు. శనివారం నగరానికి వచ్చిన ఆర్. పి. పట్నాయక్ జివిఎంసి నందు కమిషనర్ఛాంబర్లో కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో 2022, జూన్-5వ తేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌వస్తువులు నిషేధించడ మైనదని, వాటికి బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను, వస్త్రసంచులను వినియోగించాలని, ప్రజలలో అవగాహన కార్యక్రామాలు నిరంతరం జివిఎంసియంత్రాంగం చేపడు తూనే వుందని ఆర్.పి. పట్నాయక్ కు తెలిపారు. ఇప్పటికే నగర ప్రజలలోచాలావరకు మార్పువచ్చిందని, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు మానివేసి వస్త్ర సంచులను ఉపయోగిస్తున్నారన్నారు. జూలై, 1వ తేదీ నుండి దేశమంతా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌వస్తువులు నిషేధించడమైనదన్నారు.

ప్రజలు ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగానికిఅలవాటు పడుతున్నా రన్నారు. ప్రజలందరికీ వస్త్ర సంచుల సరఫరా చేసే కార్యక్రమంజివిఎంసి చేపట్టిందన్నారు. ఈ విషయమై మీ సందేశాల ద్వారా, సందేశాత్మక గీతాలద్వారా అవగాహన కొరకు విశాఖ నగర ప్రజలను ప్రభావితం చేయాలని కమిషనర్ వారిని కోరారు.

జివిఎంసి స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ గా మీ సేవలు, సందేశాలు అందించాలని కోరుతూ "స్వచ్ఛవిశాఖ అంబాసిడర్" గా నామినేట్ చేసిన పత్రాన్ని ఆర్. పి. పట్నాయక్ కు కమిషనర్అందించారు. అనంతరం దుశ్శాలువాతో, జ్ఞాపికతో ఆర్. పి. పట్నాయక్ ను కమిషనర్ సత్కరించారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com